వసంతకుసుమాకరం
మధుమేహము, రాచపుండ్లు, శీర్ణ సుఖ వ్యాధులకు అమృతము.
విశేషములయందు మా ఔషధము వాడి బడి ప్రఖ్యాతి గాంచినది 1 తులా రు 25/-
పూర్ణ చంద్రోదయము
తుదియ- శుక్లనష్టమి, మేహ ఉడుకులకు, బంగారము కలసియున్నది. 1 తులా రు 20/-
శ్రీ కృష్ణ ఆయుర్వేద ఫార్మసీ,
ఏలూరు.

ఆంధ్రపత్రిక
320550

ప్రశస్తమైన ఆయుర్వేదౌషధ:
శాస్త్రీయమైన 200 రకముల ఆయుర్వేదౌషధములు, పేటెంటు మందులు ఎల్లప్పుడు మా వద్దను, మా ఏజంట్లు అందరివద్దను సిద్ధముగ నుండును.
కల్గాగు, సలహాఉచితము. ఏజంట్లు కావలెను.
డా॥ లక్షావధుల సుబ్రహ్మణ్యశాస్త్రి. A.V.A.C
రామకృష్ణా ఆయుర్వేద ఫార్మసీ.
గాంధీనగరం . బెజవాడ.

The Andhra Patrika, Madras. } Regd No. M. 1118. Vol. 34 No 250 WEDNESDAY 31st DECEMBER 1947 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

సర్వబలసంపదతో కాశ్మీర్‌లో సమరనిర్వహణకు భారతప్రభుత్వ సంకల్పం

అమెరికా అధ్యక్షతకు స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేయడానికి వాలెస్ నిర్ణయం

యుద్ధప్రమాదనివారణకు నూత్న రాజకీయపక్షం అవసరమని ప్రకటన

చికాగో, డిసెంబరు 29: అమెరికా అధ్యక్షస్థానానికి వచ్చేసంవత్సరం జరుగనున్న ఎన్నికల్లో తాను స్వతంత్ర అభ్యర్థిగా నిలబడి పోటీ చేస్తానని అమెరికా మాజీ ఉపాధ్యక్షుడు హెన్రీవాలెస్ ఇవాళ ప్రకటించారు.

ట్రూమన్ విధానానికీ రిపబ్లికన్ విధానానికీ ఏమీ తేడా లేదనీ రెండు విధానాలు ఈ పురుషాంతరంలో యుద్ధానికి దారితీసి వచ్చేపురుషాంతరంలో యుద్ధం అనివార్యం చేయగలవని వాలెస్ హెచ్చరించారు. ట్రూమన్ అభ్యర్థికీ రిపబ్లికన్ అభ్యర్థికి వాస్తవంగా పోటీ అనేదే లేదన్నారు.

అమెరికా రష్యాలమధ్య శాంతిఏర్పడి, ప్రపంచ రాజ్యాల సైనికబలాన్ని మించిన అంతర్జాతీయ సైనికదళం ఏర్పాటైతేనే [illegible] వీల్లేదని మాజీ ఉపాధ్యక్షుడు ఉద్ఘాటించారు. తాను సామ్రాజ్య తత్వానికి వ్యతిరేకప్రాంత విస్తరణకు ప్రతికూలుడనని ప్రకటించి అమెరికా, రష్యాలు తమ విభేదా

(2-వ పేజీ చూడుడు)

సింహళ భారతదేశ ప్రధానుల సంప్రతింపులలో ఏకీభావం

భవిష్యత్ వ్యాపార సంబంధాలపై చర్చలు

["ఆంధ్రపత్రిక" విలేఖరి]

న్యూఢిల్లీ, డిసెం 29 భారతదేశ సింహళ ప్రధానుల సంప్రతింపులు ఇప్పటి వరకూ సంతృప్తికరంగానే సాగుతున్నవి. ఉభయప్రభుత్వాల వైఖరిలోనూ సామరస్యం ద్యోతక మవుతున్నది. ముఖ్యంగా భారత ప్రభుత్వ దృక్పథాన్ని ప్రధాని నెహ్రూ ఈ విధంగా వ్యక్తపరిచారు "సింహళంలోవున్న భారతీయులు స్వార్థ ప్రయోజనంకోసం, లంక నివాసుల క్షేమానికి ప్రతిబంధకంగా పరిణమించేటి విధమైన ప్రత్యేక రక్షణలనూ కోరకూడదు. ప్రత్యేక సదుపాయాలు వర్గాలు కావాలనిగాని, ప్రత్యేకస్థితిలో స్థానాలను కేటాయించాలని గాని అడుగకూడదు. ఐతే సింహళంలో మాదిరక్కడగాని భారతీయులను [illegible] చూసినా, సైనిక ప్రజలలో [illegible] ప్రతిపత్తులను ఇవ్వకపోయినా మేము సమ్మతించము." తమ దేశానికి కొత్తగా వలసవచ్చు అన్య దేశీయులను తగ్గించడానికి సింహళ ప్రభుత్వం తమ ఇష్టంవచ్చిన నియమాలను అమలుచేసుకోవచ్చు అని ఇండియాప్రభుత్వంఅభిప్రాయ పడుతున్నది. ఐతే ఒక తేదీకి పూర్వం వలసవెళ్లిన భారతీయులకు సింహళ ప్రజలకువుండే సాధారణ పౌరహక్కులన్నిటినీ సంక్రమింప జేయడం అవసరమని భారత ప్రభుత్వం పట్టుదల చూపుతున్నది. ఈ విధంగా పౌరహక్కులను పొందే సింహళ భారతీయులకు భారత ప్రభుత్వం ఏ విధమైన ప్రత్యేక రక్షణ సదుపాయాలనూ ఇవ్వదనికూడా స్పష్టపరుస్తున్నారు. కార్మికుల వేతనాలు, వైద్యసహాయం, నివాససౌకర్యం మొదలైన అంశాలపట్ల ఉభయ ప్రభుత్వాలకూ ఇదివరకే ఏకీభావం కుదిరింది

ఒకవ్యక్తి ఉభయదేశాల పౌరుడుగా వ్యవహరించడానికి వీల్లేదనే అంశాన్ని ఉభయ ప్రభుత్వాలూ అంగీకరిస్తున్న వన్నగూట. ఇండియా, సింహళద్వీపాల వ్యాపార సంబంధాలనుగురించి ప్రస్తుతం ఇక్కడ సమాలోచనలు జరుగుతున్నవి.

రాజకీయ సమస్యలు

న్యూఢిల్లీ, డిసెంబరు 29: భారతదేశ ప్రధాని నెహ్రూ, సింహళద్వీప ప్రధాని సేనానాయకే ఉభయదేశాల రాజకీయ సమస్యలపై ఈ ఉదయం దాదాపు గంటన్నరసేపు సంప్రతింపులు జరిపారు. అపరాహ్ణం కూడా కొంతసేపు సంభాషించారు. రేపుకూడా ఇద్దరు ప్రధానులూ సమావేశమవుతారు. సింహళ ప్రధాని రేపు మధ్యాహ్నం కరాచీకి ప్రయాణమవుతారు.

సేనానాయకే, వి. వి. గిరిగారలు ఇవ్వాళ గాంధీజీ దర్శనంచేశారు.

యుసా ప్రభృతులకు మరణశిక్ష

రంగూన్ డిసెంబరు 30: ఆంగ్‌సాన్‌తో సహా ఐదుగురు బర్మా మంత్రుల హత్య సందర్భంలో ముద్దాయీలుగా విచారింపబడిన యూసా, మరి ఎనమందు గురికి యీ రోజున మరణశిక్ష విధింపబడింది.

ప్రధాని నెహ్రూకు సేనానాయక ఆహ్వానం

న్యూఢిల్లీ, డిసెంబరు 29: సింహళ ద్వీపం ఫిబ్రవరి 10-వ తేదీన స్వాతంత్ర్యోత్సవాన్ని జరుపుతుంది. ఈ వుత్సవానికి రావలసిందని సింహళ ప్రధాని సేనానాయకగారు భారత ప్రధాని నెహ్రూను ఆహ్వానించినట్లు తెలుస్తున్నది.

'ఏడాదిలోగా నిజాం ఇండియాలో చేరకపోతే జునాఘడ్‌కు 'పట్టినగతే'

కాంగ్రెస్ కార్యదర్శి శంకర్రావ్ దేవ్ హెచ్చరిక

పూనా, డిశంబర్ 29: "హైదరాబాద్, కాశ్మీర్ సమస్యలు ఒక ఏడాది లోపల తేలవలసివున్నది. జునాఘడ్ గతి తనకు పట్టకూడదని హైదరాబాద్ అనుకునేట్లయితే, వచ్చే సంవత్సరంలోగా ఇండియన్ యూనియన్లో చేరాలి. కాశ్మీర్ ఇండియన్ యూనియనులో ఉండాలని మనం కోరట్లయితే, ఇండియాలోని ముస్లిములను ఉదారంగాచూసి, మిగిలిన వారితో సమానమయిన హక్కులను ఇవ్వాలి" అని కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శంకర్రావుదేవ్ ఈ వేళ ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ఉపన్యసించారు.

"మనకు స్వాతంత్ర్యం వచ్చింపికాని పరిష్కరించవలసిన సమస్యలు చాలవున్నవి. అసలు దేశాన్ని విభజించటానికి అనుమతించబంలో కాంగ్రెసు పొరబడిందా అనే అభిప్రాయాలు ఉండవచ్చును. కాని మనని నేను ఎదుర్కొన్న సమస్యల్లో ప్రధానమైనవి సంస్థానాల సమస్య, రెండవది మన ప్రభుత్వ స్వరూపము. సంస్థానాల సమస్య ఏడాదిలోగా తేలిపోవాలి."



ఇండియా పాకిస్థాన్ సంప్రతింపుల భగ్నతకు ఫలితం

రాజీమార్గాన పరిష్కారంకాగల ఆశలన్నీఅడుగంటినట్లుసూచన

న్యూఢిల్లీ, డిశంబరు 29: కాశ్మీర్ సమస్యపై ఇంతకాలంగా పాకిస్థాన్ ప్రభుత్వంతో జరిపిన సంప్రదింపులన్నీ విఫలమై, శాంతియుత పరిష్కార సాధన కెక్కడా ఆస్కారం లేకపోవడంచేత, తమ సైనిక శక్తినంతా సమీకరించి, కాశ్మీర్ పోరాటాన్ని ఉధృతంతో సాగించడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది.

నిన్న భారత అధినివేశ ప్రభుత్వ మంత్రివర్గం సమావేశమైనప్పుడు ఈ నిర్ణయం జరిగినట్లు తెలుస్తున్నది.

కాశ్మీర్ గడ్డనుండి దుండగులను పూర్తిగా తరిమివేయుటకు భారతప్రభుత్వం కృతనిశ్చయమై ఉంది. కాశ్మీర్‌లో మిలిటరీ సర్వీసు, యుద్ధకాలపు సర్వీసుగా ప్రకటింపబడినట్లుగూడా తెలుస్తున్నది.

దుండగుల స్థావరాలపై మన విమానాల విధ్వంధణ

పాకిస్థాన్ దుండగులు ఉ[illegible] మొదలగు రవాణా శకటాలపైన రాయల్ ఇండియన్ యుద్ధ విమానాలు దాడిచేసి వాటిని ధ్వంసంచేశాయి. తగులబడుతున్న చాలా శకటాలను పదలివేసి దుండగులు పలాయనమైనారు. పీంబర్ ప్రాంతంలో దుండగుల స్థావరాలపై మన యుద్ధ విమానాలు దాడిచేశాయి. ఈ ప్రాంతంలో దుండగులు తలదాచుకొన్న, భవనాలపై మన విమానాలు రాకెట్లను ప్రయోగించాయి" అని భారత ప్రభుత్వ రక్షణ శాఖా కార్యాలయం రాత్రి ప్రకటించింది. దుండగులు వ్యాపించిన ప్రాంతాలలో మన సైన్యాలు గస్తీ తిరిగాయి.

కాశ్మీర్ భవితవ్యం: శరశ్చంద్రుని ప్రకటన

ఇతర స్వదేశ సంస్థానాలలోవలె, కాశ్మీర్‌లోగూడా ప్రజలే తమ సంస్థాన భవితవ్యాన్ని నిర్ణయించుకోవాలి. తమ సంస్థానం సర్వస్వతంత్ర రిపబ్లిక్ రాజ్యంగా ఉండాలని కాశ్మీర్ ప్రజల అభిలాష అయినట్లయితే, భారత యూనియన్‌గాని, పాకిస్థాన్‌గాని యిందుకు అడ్డు తగులకూడదు. సంస్థానంలో శాంతిభద్రతలు సెలకొనినవెంటనే ప్లెబిసైట్ జరగాలిఅని శ్రీ శరశ్చంద్రబోస్, గ్లోబ్ విలేఖరి చందర్శించగా కాశ్మీర్ విషయమై ముచ్చటిస్తూ యీ అభిప్రాయాన్ని వెల్లడించాడు.

(2 వ పేజీ చూడుడు)

జునాఘడ్ సమస్యను అవసరమైతే ఐక్యరాజ్యసమితికి పంపుతారట

పాకిస్థాన్ విదేశాంగవిధానాన్ని వివరిస్తూ జఫ్రుల్లాఖాన్‌గారి ప్రకటన

కరాచీ, డిశంబర్ 29: పాకిస్థాన్ విదేశాంగ మంత్రిగా తనను నియమించటంవల్ల పాకిస్థాన్ విదేశాంగ విధానంలో కొత్త మార్పులేమీ రావని పాకిస్థాన్ విదేశాంగ మంత్రి సర్ మహమద్ జఫ్రుల్లాఖాన్, ఈవేళ సాయంత్రం పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రకటించాడు. కాశ్మీర్, జునాఘడ్ సమస్యలు ఇంకా తేలవలసే వున్నవనీ, జునాఘడ్‌ను ఆక్రమించేందుకు ఇండియాకు ఏమాత్రం అధికారంలేదనీ, అవసరమయితే ఈ విషయాన్ని అంతర్జాతీయ సంస్థకుకూడా ప్రతిపాదిస్తామనీ ఆయన అన్నాడు. హరిహర్దు బాష్ట్రం, కొండజాతులు, మొదలైనవాటిని గురించి మాట్లాడుతూ ఆవిషయమై పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్‌ల మధ్య సంప్రదింపులు జరుగుతున్నవనీ, రనకు తెలిసినంతవరకూ ఆ తెగలన్నీ పాకిస్థాన్‌లో చేరాలనుకుంటున్నవనీ, సర్ జఫ్రుల్లా అన్నాడు.

"ప్రపంచ ముస్లింఐక్యతకు (పాన్-ఇస్లామిజం)ను దృష్టిలో ఉంచుకుని మీ విదేశాంగ విధానం నడుస్తుందా?" అని అడగ్గా, "ముస్లిం రాజ్యాలన్నిటితోనూ మాకు సన్నిహిత సంబంధాలు ఉన్నవి" అన్నాడు. 'ముస్లింరాజ్యాల సమాఖ్య ఏర్పడాలని పాకిస్థాన్ కోరుకున్నదా' అని

(2 వ పేజీ చూడుడు)

కాశ్మీర్ప్రజలంతా ఏకంగా నిలిచినప్పుడే తమస్వాతంత్ర్యాన్ని రక్షించుకోగలరు

భారతీయ సైన్యాలు వాటికై అవి ఏమీచేయలేవని గాంధీ మహాత్ముని హెచ్చరిక

న్యూఢిల్లీ, డిశంబరు 29: "కాశ్మీరులోని ముస్లిములను, హిందువులను ఏకంచేయటంలో షేక్ అబ్దుల్లా విఫలుడయితే, కాశ్మీరు దుండగీళ్ళబారికి బలికాక తప్పదు. అచ్చగా ఇండియాసైన్యం ఒక్కటే ఆ పనిని చేయగలదనుకోటం పొరపాటు. దుండగీళ్లను తరిమివేయటంలో కాశ్మీరు ప్రభుత్వానికి సహాయం చేయటానికి మాత్రమే మహారాజా, షేక్ అబ్దులాల విజ్ఞప్తులనుసరించి అది అక్కడకు పంపబడ్డది." అని గాంధీమహాత్ముడు ఈ వేళ ప్రార్థనానంతరం హెచ్చరిక చేశారు.

"ఈసమస్య నేను కాశ్మీర్ సమస్యను గురించి మహారాజాకు చేసిన సూచన చాలా తీవ్ర విమర్శలకు గురిఅయింది, ఆ విధంగా నన్ను విమర్శించినవారు నా సూచనను స్పష్టంగా చూడలేదని స్పష్టపడుతున్నది. కాశ్మీర్ మహారాజు ప్రతిష్టను ఇనుమడింప చేసేందుకు నేను ఆయనకొక సలహాను మాత్రం ఇచ్చాను. ఆ విధంగా సలహాను ఇవ్వటం నా విధిగా ఎంచుకున్నాను.

కాశ్మీర్ మహారాజు పరిస్థితి ఇతరులుచూచి అసూయపడదగినంతగా సౌఖ్యప్రదంగాలేదు. ఆయన హిందువు, ఆయన ప్రజల్లో ఎక్కువభాగం ముస్లిములు. ఈ హిందూ దుష్పరిపాలనలో అణగారిపోతున్న ముస్లింలను ఉద్ధరించటానికే తాము 'ధర్మయుద్ధం' చేస్తున్నామని శత్రువులు ప్రకటించారు. ఈ పరిస్థితుల్లో దేశాన్ని ఉద్ధరించ కలవాడనే ఉద్దేశంతో షేక్ అబ్దుల్లాకు మహారాజా బాధ్యతను అప్పగించాడు. ఆయన ఈ పనికి కొత్తవాడు. అయినప్పటికి సమర్థుడని మహారాజాకు తోచినందుకు అందరూ సంతోషపడినదే. కాని, కాశ్మీర్‌లోని ముస్లిములను [illegible] ప్రజలను ఏకంగా [illegible] అబ్దుల్లా విఫలుడయితే కాశ్మీర్ దుండగీళ్లకు బలికాక తప్పదని అందరకూ స్పష్టంగా గోచరిస్తున్నది. అచ్చగా ఇండియా సైన్యాలే ఆ పనిని చేయగలవనుకోటం పొరపాటు. దుండగీళ్లను తరిమివేయటంలో కాశ్మీర్ ప్రభుత్వానికి సహాయపడటానికి మాత్రమే అది అక్కడకు పంపబడ్డది. ఇటువంటి పరిస్థితుల్లో బ్రిటిష్

(3-వ పేజీ చూడుడు)

ఇండోనీసియాలో యుద్ధవిరమణకు ఉభయప్రభుత్వాల సమ్మతి

రిపబ్లికన్ ఉపప్రధానితో డచ్చిప్రధాని సమాలోచన

బటేవియా, డిసెంబరు 29: ఇవ్వాళ బటేవియాలోని అమెరికన్ ప్రధాన రాయబారి కార్యాలయంలో, డచ్చి ప్రధాని డా॥ లూయీదీల్, ఇండోనీసియా రిపబ్లిక్ ఉపప్రధాని సెటియాజిత్‌ను కలుసుకొని, డచ్చి, ఇండోనీసియా తగాదాను గురించి గంటసేపు సంభాషించారు. ఈ వుభయుల సమావేశాన్ని అమెరికను ప్రధాన రాయబారి యేర్పాటుచేసి; వీరి సమాలోచనలకు తన కార్యాలయంలో ఒకగదిని ప్రత్యేకించి ఇచ్చాడు. డచ్చి ప్రధాని, రిపబ్లికన్ ఉపప్రధాని సమావేశాన్ని జరుపుతున్న సంగతి, ఐక్యరాజ్యసమితి సామరస్య సాధన సంఘానికి తెలుసునట ఈ సమావేశానికి సంబంధించి అధికార పూర్వకంగా యే సమాచారము వెలువడలేదు.

యుద్ధవిరమణకు రిపబ్లిక్ సమ్మతి

డచ్చివారితో తాత్కాలిక యుద్ధవిరమణ ఒడంబడికను ఇండోనీసియా రిపబ్లిక్ ప్రభుత్వం అంగీకరిస్తుంది. డచ్చి-ఇండోనీసియా వివాదాన్ని త్వరితంగా పరిష్కరించుటకు, ఐక్యరాజ్యసమితి సామరస్య సాధనసంఘం ప్రతిపాదించిన మూడవ ప్లానును, ఆమోదిస్తున్నట్లు త్వరలోనే రిపబ్లిక్ ప్రభుత్వం సామరస్యసాధనసంఘానికి ఒక లేఖను పంపనున్నదని తెలుస్తున్నది. రిపబ్లికన్ వర్గాల ద్వారా [illegible] యీ అయినే కొన్ని మరతులపై [illegible] రిపబ్లిక్ అంగీకరిస్తున్నది. [illegible] రించుచల్వం పంపే లేఖలో ఉపక[illegible] నలు ఉంటాయని అనుకొంటు[illegible]

సుమత్రా ఈశాన్య సముద్రతీర ప్రాంతంలో ఉన్న జిల్లాను, ఇండోనీసియా ఫెడరేషన్‌లో ప్రత్యేక రాష్ట్రంగా యేర్పాటుచేస్తూ, క్రిస్టమసు రోజున డచ్చి ప్రభుత్వం ఉత్తరువు జారీచేసింది. ఈ జిల్లా చాలా భాగ్యవంతమై 20 లక్షల జనాభా గలది. ఇదివరకు, రిపబ్లిక్ ప్రభుత్వానికి పక్షం క్రిందవున్న ప్రాంతమిది. ఇండోనీషియా రిపబ్లిక్ ఆధిపత్యం నుంచి, తాము చీలదీయదలచుకొన్న పడమటి జావాదురా సుమత్రాలకు గూడా యీలాంటి ప్రతిపత్తి కల్పిస్తు ఉత్తర్వులు త్వరలో జారీ కావచ్చునని తెలుస్తున్నది.

కాన్పూరు, డిసెంబరు 29: కాన్పూర్ జిల్లా గ్రామ మహిళా నియోజక వర్గానికి శ్రీమతి విజయలక్ష్మి పండిత్ యు. పి. అసెంబ్లీకి శాసన సభ్యురాలుగా శ్రీమతి సుచేతా కృపలానీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. శ్రీ దేవి అనే ఆమె తన నామినేషన్ పత్రాలు చేసి చివరకు ఉపసంహరించుకొన్నది.

నూత్న రాజ్యాంగం

మద్రాసు, డిసెంబరు 30: హైదరాబాద్‌లో ఇండియా ప్రభుత్వఏజెంట్ జనరల్‌గా నియమితులైన కె. ఎం. మున్షీగారు నేడుఒక ప్రకటనలో భారతదేశ నూత్న రాజ్యాంగం ముసాయిదా 1948 ఫిబ్రవరి 15 నాటికి పూర్తిగా తయారవుతుందనీ, దాన్ని ఆంగ్లభాషలోనూ, హిందీలోనూ ప్రకటించడ మవుతుందనీ తెలియజేశారు.

ఆంధ్రపత్రిక
1948 జనవరి 1-వ తేదీనుంచి
దినపత్రిక ప్రకటన రేట్లు
వ్యాపార ప్రకటనలు (Trade Display Advertisements)
కాజువల్ అంగుళం 1-కి రు. 7-0-0 లు
కంట్రాక్టు పద్ధతిని:
50 అంగుళాలనుంచి 100 అంగుళాలవరకు అం॥ 1-కి రు. 6/-
100 అంగుళాలు పైన అం॥ 1-కి రు. 5/-
ప్రత్యేకతరగతి ప్రకటనలు (Classified Advertisements)
వైద్య, గవర్నమెంటు, మిలిటరీ, కోర్టు, మ్యునిసిపాలిటీ, లోకల్ బోర్డులు, ట్రేడ్ మార్కులు, జన్మదిన ప్రకటనలు, కంపెనీ ప్రాస్పెక్టసులు, ఎలెక్షను నోటీసులు, పబ్లికునోటీసులు మొదలగునవి:
తెలుగున అం॥ 1-కి రు 7/-. ఇంగ్లీషున అం॥ 1-కి రు. 8/-
"కావలెను" "అద్దెకు" "అమ్మకమునకు" మొదలగు చిన్న, చిన్న ప్రకటనలకు వరుస 1 కి అ. 11 లు. ప్రకటన 1 కి కనీసపు చార్జి రు. 3-8-0లు ప్రకటన స్థలము 6 లైన్లకు మించి యుండకూడదు.
రెండు రంగుల ప్రకటనలు.
నలుపును, ఒక విశేషవర్ణమును కలిగినవి. అంగుళం 1 కి రు. 10 లు. ప్రకటనకు కనీసస్థలము 4 అం. × 2 కాలంలు, గరిష్ఠస్థలము 8 అం. × 2 కాలంలు.
ప్రత్యేకస్థలములకు అదనపు ఛార్జీలు.
మొదటి పేజి పై చివరలు 50%
మితరమగు ప్రత్యేకస్థలములకు, సాధారణముగ ... 25%
(అంగుళం అనగా ఒక కాలం వెడల్పు (2¼")వ ఒక అంగుళం నిడివిగల స్థలము)
సచిత్ర వారపత్రిక ప్రకటన రేట్లలో మార్పులేదు
మానేజరు,
ఆంధ్రపత్రిక.

మీ వ్యాపార వ్యవహారములలో మరియు మీ స్వంత జీవితములో కలిగే సంశయములను తొలగించుటలో తోడ్పడెదము.
జనరల్
అసిస్టెన్సు సొసైటి లిమిటెడ్

కావలెను

మెటర్నిటి అండ్ చైల్డు వెల్ఫేర్ స్కీములో మెడికల్ ఆఫీసరు ఉద్యోగము నకు దరఖాస్తులు, దిగువ సంతకముదారుకు 10-1-48 తేదిలోగా చేరు లాగున కోరబడుచున్నవి. గ్రాడ్యుయేట్లకు ముందు అవకాశ మీయబడును. లైసన్సులు గలవారు ఉద్యోగమునకు అర్హులు. రు 1/- చెల్లించి దిగువవారినుండి అప్లికేషను పారములు- ఇతర వివరములు బడయవచ్చును.

మునిసిపల్ హెల్తు ఆఫీసరు,
తేది 25-12-47. ఏలూరు.

అమ్మకము

	రు.
స్టాకులనుండి ఇంగ్లీషు డ్యాటరీ బెల్సు 1-కి	4/-
డిటో డిటో ఒజర్ 1 కి	3/8
డిటో డిటో ఎ ని బెల్సు 1-కి	4/4
డిటో డిటో మూన్ లాంప్సు 1-కి	6/-

వివరములకు;
పోస్టు బాక్సు నెం 293, మదరాసు

చిట్ టెండరు నోటీసు

ఇందువల్ల తెలుపునది ఏమనగా, 1948-49 సంవత్సరములో ఈ డివిజనులో రోడ్డు పనుల మెయింటెనెన్సుకు రిజిస్టర్డు కంట్రాక్టరులనుండి, చికాకోల్, (హైవేస్) డివిజనల్ ఇంజనీరువారి ఆఫీసుకు 19-1-48 తేది సాయంత్రము 4 గంటలలోగా చేరు లాగున సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. చికాకోల్ డివిజనల్ ఇంజనీరు (హైవేస్) వారిచే, అవి ఆ దినము సాయంకాలము విప్పబడును. హాజరు కావలసిన కంట్రాక్టరు హాజరు కావచ్చును. డివిజనల్ ఇంజనీరు వారి ఆఫీసులో, ఆఫీసు వేళలలో, ఫారము 1-కి 0-8-0 చొప్పున అమ్మకమునకు దొరకు ఫారములలోనే టెండరులు పంపవలయును పనుల వివరములు, టెండరు డిపాజిట్టు మొత్తములు, ఇతర వరతులకు 3-1-1948 తేది తగ్గాళ్ల ఆఫీసు వున్న యేరోజునైనా డివిజనల్ ఇంజనీరువారి ఆఫీసుకు రాగోరుచున్నారు.

డివిజనల్ ఇంజనీరువారి ఆఫీసు.
(హైవేస్) వైజాగ్ నార్తు డివిజను,
తేది 23-12-47. చికాకోల్.

విన్నపము

ఇండియన్ కాఫీ బోర్డు అనుమతి పొందిన మేము కాఫీగింజలు, కాఫీపొడరు వ్యాపారస్థులకు సరఫరాచేసునట్లు ఏర్పడి యున్నందున, మావద్ద సరకు కొనను వారు దయచేసి 31-12-1947 తేదిలోగా నెలనెలకు కావలసిన సరకును తెలియపరచుచూ, వారి పేరున మావద్ద రిజిస్టరు చేసుకొనవలయు నని కోరుచున్నాము.

"సుప్రసిద్ధమైన మా కాఫీ పౌడరు అతి రుచికరమై సువాసనకలదై వేడోల్ల కొని యాడతగియున్నది. ఒక తరుణము ఉపయోగించిచూడండి."

బర్మా ట్రేడింగ్ కాఫీ వర్క్సు,
2/48, ఆచారప్పన్ వీధి, జి.టి. మదరాసు.

సౌందర్యం

మాడల్ F 45 D. A/C రూ॥ 340/- రేపు పద్దణములలో.
మాడల్ F. 10 ఎస్ బ్యాండ్ లవుడ్ స్పీకర్ వాల్యూమ్ కంట్రోల్ తోహాడి రూ॥ 75/-
సోలేఏజంట్లు:
స్టాల్ ఖాన్ ఎమిటెడ్.
పి. బి. బాక్సు 794, బొంబాయి.
మద్రాసు బ్రాంచు:
6.పాండ్లో రోడ్, పాంటు రోడ్, మద్రాసు.
ప్రతినిధులు లేని యున్న స్థలములో ఏజంట్లు కావలెను.

ఉదయం
శ్రీమాధుర్యం పిలిచిన
గురిమిడకల వాల్ పిడిపొడి

గంటల పంచాంగం

సర్వజిత్ సం॥ మార్గశిర బ॥ చవితి 1947 సం॥ డిసె॥ 31 బుధవారం

బు॥ సవితి ప 12 1 శుభ రా 3 52 వర్జ్యం సా 5-1 ల 6-28 కు

బ॥ పంచమి జనవరి 1 గురువారం

గు॥ పంచమి ప 9 9 పూర్వాభా రా 2-8 వర్జ్యం ప 11-18 ల 12-47 కు

ఆంధ్రపత్రిక
సర్వజిత్ సం॥ మార్గశిర బ॥ చవితి
బుధవారము

పాకిస్తాన్ వైదేశిక విధానం

పాకిస్తాన్ భారతదేశములకు సమాధానము కుదురుటకు గల అవకాశములగురించి విలేఖరులు ప్రప్రథమమున ప్రశ్నింతురని తాము భావించితి మనియు, కాని విలేఖరులు అట్టి ప్రశ్న వేయనందున తాము విషయమునుగురించి చెప్పదలచలేదని పాకిస్తాన్ నూత్న విదేశాంగమంత్రి సర్ జఫ్రుల్లాఖాన్‌గారు మొన్న కరాచీలో జరిగిన విలేఖరుల సమావేశమునందు చేసిన ప్రకటనె భారత అధినివేశము యెడల పాకిస్తాన్ అధినివేశ వైఖరి ఎట్లున్నది స్పష్టమయ్యెను. మనిషి మారినందున వైదేశిక విధానము మార్పు చెంద లేదనియు పాకిస్తాన్ ప్రభుత్వము ఇంతవరకు ఎట్టి విధానమును అనుసరించినదో, ఇకముందు కూడ అదే విధానమును అనుసరించునని సర్ జఫ్రుల్లాఖాన్‌గారు విశదపరచిరి. అన్ని దేశములతో స్నేహముగనుండి ప్రపంచశాంతి క్షేమముల అభివృద్ధికి కృషిచేయవలెనను వాంఛపైననే తమ వైదేశిక విధానము ఆధారపడి యున్నదని, కడగొట్టువారిని కడతేర్చడమె పాకిస్తాన్ ప్రభుత్వ లక్ష్యమని, పాకిస్తాన్ అపేక్షలకు ప్రమోదము ఘటిల్లనంతవరకు తమ ప్రభుత్వము శాంతముగనుండ కోరుచున్నదని, పాకిస్తాన్ వైదేశిక విధానమును విమర్శించిన వారికి జ్ఞాపకము చేయుటకై యుండవచ్చును, సర్ జఫ్రుల్లాఖాన్‌గారు పునరుద్ఘాటించిరి.

ఈ విధానమునందు మార్పులేకున్న వివరణ అవసరమేలేదు. కాని జఫ్రుల్లాఖాన్‌గారు పత్రికా విలేఖరులగోష్ఠి నేర్పాటు చేయుటలో అసలు ఉద్దేశము పాకిస్తాన్-భారత అధినివేశముల సంబంధములు విమర్శించుటకైగాని వైదేశిక విధానమును విమర్శించుటకు కాదని విలేఖరుల ప్రశ్నలు, అందుకు వారిచ్చిన సమాధానములె గాక సమావేశాంతమున వారు ప్రకటించిన ఆశాభంగము స్పష్టము చేసినది. కాశ్మీరు, జునాఘడ్ సంస్థానములగురించి మెవీరు హెచ్చుగ ప్రసంగించి యుండిరి ఈ సంస్థానద్వయముపై వారు తెలిపిన అంశములు నూత్నములు గాకున్నను, పాకిస్తాన్ విధానము నందు ఎట్టి మార్పు జరుగలేదను వారి ప్రకటనకు బలము నిచ్చుచున్నవి. జునాఘడ్ సంస్థానముపై భారతప్రభుత్వ అధికార, అధిపత్యమును పాకిస్తాన్ ప్రభుత్వము గుర్తింపదని, ఆసంస్థానము చట్టబద్ధముగ పాకిస్తాన్‌తో చెందియనిదు, ఈ సమస్యను పరిష్కరించుటకు పాకిస్తాన్ ప్రభుత్వము భారత ప్రభుత్వముతో ప్రయత్నము చేయుచున్నదని సర్ జఫ్రుల్లాఖాన్‌గారు చేసినవాదము కాశ్మీరువిషయమై వారివాదము నకె విరుద్ధముగ నున్నది. జునాఘడ్ నవాబుగారు తమ ప్రజల అభిమతమునకు విరుద్ధముగ తమ సంస్థానమును పాకిస్తాన్ అధినివేశముతో చేర్చెను. ప్రజలుతిరుగుబాటుచేసి తమ న్యాయమైన హక్కుల సాధనకు ఉపక్రమింపగ నవాబుగారు, వారి దివానుకూడ సంస్థానమునుండి పాకిస్తాన్‌కు వెళ్ళిపోయిరి. ఇరుగుపొరుగు సంస్థానముల హక్కుల రక్షణకు భారత ప్రభుత్వము తన సేవలను సంపవలసి వచ్చెను. దివాన్‌గారు పొరగ సంస్థాన పరిపాలనమును భారత ప్రభుత్వము కొనసాగింపనున్నుతించెను. జునాఘడ్ సంస్థాన ప్రజలు భారత అధినివేశ ప్రభుత్వ చర్యను ఆమోదించిరి.

కాశ్మీరు సంస్థానము విషయమై పాకిస్తాన్ ప్రభుత్వ విధానము జునాఘడ్ విషయమై భారత అధినివేశ ప్రభుత్వ మనుసరించిన విధానమునకు పూర్తిగ విరుద్ధముగ నుండెను. జునాఘడ్ పాకిస్తాన్‌లో చేరుట చట్టబద్ధమని వాదించిన పాకిస్తాన్ విదేశాంగమంత్రి కాశ్మీరు సంస్థానము భారత అధినివేశముతో చేరుట చట్టవిరుద్ధమని ఎట్లు వాదింప కలిగెనో వారె తెలుపవలెను కాశ్మీరు మహారాజా అధికార దఖలు పత్రము సంతకము చేయుటెగాక కాశ్మీరు ప్రజా నాయకుడైన షేక్ అబ్దుల్లా పాకిస్తాన్ ప్రోద్బలమున కొండజాతుల వారు తమ సంస్థానంపై జరుపు దురాక్రమణను ప్రతిఘటించుటకు సహాయము చేయవలసినదిగ భారత అధినివేశ ప్రభుత్వమును అర్థించి యుండెను. వ్యవహారము నకు సంబంధించి సంతవరకు కాశ్మీరు సమస్య పరిష్కారమైన దనియె చెప్పవచ్చును. సంస్థాన వైదిక విషయమై ప్రజాభిప్రాయమును తెలుసుకొనవలసిన అగత్యములేదని అబ్దుల్లా ప్రభృతులు స్పష్టము చేసిరి. అయినప్పటికి కాశ్మీరుచేరికను గురించి ఐక్యరాజ్యసమితి అజ్ఞాయిమీన, పర్యవేక్షణక్రింద ప్రజాభిప్రాయమును తెలుసుకొనుటకు భారత అధినివేశ ప్రభుత్వము సిద్ధముగ నున్నది జునాఘడ్ విషయమును కూడ మధ్యవర్తి పరిశీలనకు పంపుటకు భారతప్రభుత్వము అంగీకరించియుండెను. కాని రెండవవిషయమును పాకిస్తాన్ ప్రభుత్వము సమాధానమునకు అనను కూలమగు విధానమునె అనుసరించుచుండెను.

ప్రచ్ఛన్నముగను, ప్రత్యక్షముగను కాశ్మీరుపై దురాక్రమణ జరుపుచున్నవారికి పాకిస్తాన్ ప్రభుత్వము సహాయపడుచున్నట్లు విస్పష్టమయ్యెను పాకిస్తాన్ ఈ విధముగ భారత అధినివేశముపై అప్రకటితయుద్ధమును సాగించుచున్నట్లు భారతరాజ్యాంగవేత్తలు భావించుటలో విపరీతమేమియు లేదు.

కాశ్మీరుప్రజలకు ముందుగ వారిస్వాతంత్ర్యమును గూర్చి పూచీ ఇవ్వవలెనని, అనంతరము వారి భవిష్యత్తును నిర్ణయించుటకు వారికి అవకాశము లివ్వవలెనని సూచించిన జఫ్రుల్లాఖాన్‌గారు అందుకు అనుసరింపవలసిన విధానమును వివరింపలేదు పోయిరి దుండగులకు సహాయముచేయుట వల్ల కాశ్మీరుప్రజల స్వాతంత్ర్య సంరక్షణ సాధ్యముగాదని వీరు గ్రహించి యుండవలసినది. కాని వారు ఆజాద్ కాశ్మీరు ప్రభుత్వమును గుర్తించుటనుగురించి చెప్పిన సమాధానము అనేక అపోహలకు అవకాశ మొసగుచున్నది సమయమువచ్చిన ఈ తిరుగుబాటుదారుల ప్రభుత్వమును గుర్తింప పాకిస్తాన్ ప్రభుత్వము సిద్ధముగ నున్నట్లు వీరు అసందిగ్ధముగ ప్రకటించిరి. ఇందువల్ల పాకిస్తాన్-భారత అధినివేశముల సంబంధములు పూర్తిగ విషమింపగలవని, అందువల్ల తమ వైదేశిక విధాన లక్ష్యమునకు భంగము కలుగునని పాకిస్తాన్ ప్రభుత్వమువారివి దేశాంగమంత్రి గ్రహింపవలసి యున్నది. ఇంతకు మించి ఇండియా-పాకిస్తాన్‌లకు సమాధానము కుదరవలసిన అంశములు లేవనికూడ జఫ్రుల్లాఖాన్‌గారు గుర్తించి యుండవలసినది.

ముక్డెన్ వద్ద యుద్ధోద్ధతి

కమ్యూనిస్టు విజృంభణ

నాన్‌కింగ్, డిసెంబరు 29: దక్షిణ మంచూరియాశేంద్రం ముక్డెన్ లోపలికి జొరపడాలని కమ్యూనిస్టు మేరుపుదళాలు తీవ్రప్రయత్నాలు చేస్తున్నవి. అందులో ఒక పెద్దదళం నగరానికి 10 మైళ్ల వరకు వచ్చినదనీ, తరవాత కనుక్కొని ప్రభుత్వ సైన్యాలు 'ధ్వంసం' చేసినవనీ తెలుస్తున్నది. ప్రభుత్వ భూతలదళాలకు విమానాలు బాగా తోడ్పడుచున్నవనీ, నగరంలో జొరపడ యత్నించి కమ్యూనిస్టుశాలపై తీవ్ర దాడులు జరుపుతున్నవని తెలియవచ్చింది. ప్రభుత్వసేనలు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నప్పటికీ, గడచిన 24 గంటల్లోనూ కమ్యూనిస్టులు మందుకు తోసుకు రాగలిగినవి. ముక్డెన్‌నగరం కాంటోకులతో నిండివున్నది.

రైల్వేలపై కమ్యూనిస్టు దెబ్బ

ఉత్తర చైనాలోని ప్రధాన రైల్వేలయిన పీపింగ్ - హాంకౌ, పీపింగ్ - సూయన్, పీపింగ్ - ముక్డెన్ రైల్వేల కీలక పట్టణాలపట్టుకొనేందుకు కమ్యూనిస్టులు ప్రచండమైనదాడిని ప్రారంభించారు. హోపేరాష్ట్రంలోని కమ్యూనిస్టు నేతాని నీయంగ్-గింగ్ ఈ రైల్వేలపై నాలుగుదళాలను ఉపయోగిస్తున్నాడు. హోపేరాష్ట్రపు రాజధాని పావోటింగ్‌కు 10 మైళ్లు దక్షిణంగా పెద్ద ఎత్తున పోరాటం జరుగుతున్నది. పావోటింగ్‌లోని ప్రభుత్వ సైన్యం విపత్తులో వున్నానని విజ్ఞప్తిచేయుటంవల్ల పీపింగ్ నుండి సహాయం పంపబడుతున్నది.

గోరిల్లా చర్యలు

పీపింగ్-సూయన్, పీపింగ్-ముక్డెన్ రైల్వేలపై చాల విధ్వంసకార్యములు జరుగుచున్నవి. ఒక్క పీపింగ్-సూయన్ మార్గమే 40 చోట్ల ఛేదించబడింది. ఆ కొద్దికాలం కింటట యాంగ్‌సీనదినిగాటటానికి ప్రయత్నించి, తాపేషాన్ పర్వత ప్రాంతాన్ని చికాకుపరచి, ప్రభుత్వ చక్రబంధాన్ని చేదించిన కమ్యూనిస్టు ఒంటికంటి సేనాని లియూపోచెంగ్, ముల్లయాంగ్‌సీ ఉత్తర తీరాన అకస్మాత్తుగా ప్రత్యక్షమయినాడు. ఇతడు కొద్ది రోజులకింటటనే తన సైన్యాన్నంతా విభజించి ఎక్కడికో, పంపివేశ ఇప్పుడు మళ్లీ వాటితో చేరినా యినాడు.

లియూ పోచెంగ్ మళ్లీ చెన్నాంగ్ ఇచ్చటంలో యాంగ్‌సీ జాకాయానాకి, యాంగ్‌సీడెల్టా మొత్తానికి తీవ్రప్రమాదం వచ్చింది. ఈ ప్రమాదాన్ని నివారించుటకే చాంగ్‌కైషేక్ ప్రస్తుతం హాంకౌ వచ్చినట్లు తెలుస్తున్నది.

అమెరికన్ రాయబారి సలహా

"అమెరికా చైనాకు చేయబోయే ఆర్థిక సహాయాన్ని పారిశ్రామిక పునర్నిర్మాణానికేతప్ప, అంతర్యుద్ధానికి ఏమి యోగించకూడదని మనకు పెట్టబడుతుంది." అని చైనాలో అమెరికన్ రాయబారి లెయిటన్ స్టువర్టు, పీపింగ్ విశ్వవిద్యాలయ విద్యార్థుల సమావేశంలో ఈవేళ అన్నాడని తెలుస్తున్నది.

చైనాకు సహాయం చేయాలనే అమెరికాలో చాలమంది కోరుచున్నారు. కాని ఇక్కడ అంతర్యుద్ధం సాగుచున్నంతకాలమూ, ఆ సహాయం వ్యర్థంకాకతప్పదు. కాబట్టి ఈ అంతర్యుద్ధాన్ని శాంతియుతంగా చైనాప్రభుత్వం పరిష్కరించుకుంటుందని నేను ఆశిస్తున్నాను."

ఆహార ధాన్యాల కంట్రోళ్లు రద్దు

ప్రభుత్వ భవిష్యత్ విధాన సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 29: ఆతగఆహార పదార్థములపైగల కంట్రోళ్లు తొలగించు విషయమున ఇండియా ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించి నింపాదిగా ముందడుగు వేయునని అధికారవర్గములలో విచారింపగా వెల్లడియయ్యెను. నమ్మకమైన విషయాలమీద యిప్పటికీ తగినంతగా లభ్యం కానప్పటికి నక్కరపైన, కొన్ని ఆహార పదార్థములపైన కంట్రోలు తొలగించుట వల్ల కలిగిన సద్యోఫలితములలో నొకటి రైల్వే రవాణా తారుమారగుటయై యున్నది. కంట్రోలు తొలగింపుకు పూర్వం అవస్తువుల రవాణా నిర్ణీతమార్గములగుండా క్రమపరుపబడుచుండెను. కాని యిప్పుడు ఈ రవాణా ధరలపై ఆధారపడుచున్నది. ఎవరు ఎక్కువధరలు పెట్టెదరో వారికి సరుకు రవాణా చేయబడుచున్నది. ఈ ధరలు దేశమునందంతట ఒకేవిధముగా లేవు. ఒకభాగములో ఎక్కువ, ఒకభాగములో తక్కువగా నున్నవి. ఇప్పటికీ ఆహారపదార్థముల రవాణాకు తొలి ప్రాధాన్యము సంగబడుచుండుటచే రైల్వేలు మోపలేనన్ని ఆహారపదార్థములను రవాణాచేయవలసివచ్చుచున్నది. ఇందువల్ల కంట్రోళ్లు తొలగింపబడినవస్తువుల రవాణాకు మాత్రమే గాక ఉక్కు, బొగ్గు, సిమెంటు మున్నగు కంట్రోలు వస్తువుల రవాణాకుగూడా తీవ్ర అంతరాయము కలుగుచున్నది. ఇందువల్ల తరుగు ప్రాంతము లేర్పడుచున్నవి. ఈ తరుగు ప్రాంతములలో అసలే హెచ్చుగా నున్న ధరలు మరింత హెచ్చుట సంభవించుచున్నది.

ఈ కారణముచేత, కంట్రోలు తొలగింపుకు యింకా చర్యలుగైకొన గడువు బలో ప్రభుత్వమువారు తప్పనిసరిగా జాగరూకులై యుండవలెను. ఇనుము, ఉక్కు, పెట్రోలు, సిమెంటులవంటి అత్యవసరమైన పదార్థములపై కంట్రోలు తొలగించు ఉద్దేశ్యము ప్రభుత్వమువారికి లేదని నమ్మకముగా తెలియుచున్నది. ఇతర వస్తువుల విషయమున, చక్కరపైనను, కొన్ని ఆహారపదార్థములపైనను కంట్రోళ్లు తొలగించుటవల్ల కలిగిన ఫలితములను కనుగొన్న తరువాతగాని, పరిశీలించిన తరువాతగాని నిర్ణయ మేదియు గమింపబడదు.

ఇది యిట్లుండ, ప్రస్తుతం కంట్రోళ్లను సరిగా కొనసాగించు విషయమై బట్టల మిల్లు పారిశ్రామికులతో త్వరలో సంభాషణలు తిరిగి ప్రారంభింపబడునని అనుకొనుచున్నారు. ముడి ప్రత్తి ధరలో విపరీతమైన పెరుగుదల మిల్లుబట్టల పరిశ్రమను దోవిధంగా బాధించినది పరిశీలింపబడుచున్నది. ఆహారపదార్థములను యెక్కువగా పండించు ఉద్యమ విషయమై గూడ పరిశీలన జరుగుచున్నది.

ఉత్పత్తికగు ఖర్చులు విపరీతముగా పెరిగిపోవుటవల్ల కంట్రోలు ధరలను హెచ్చింపవలెనని అంతా ప్రధానము కాగా పరిశ్రమలవారు పట్టుదలతో కోరుచున్నారు. ఈ విషయమున భారత ప్రభుత్వము వారి విధానము ఉత్పత్తి కగుచున్న హెచ్చు ఖర్చును సాధ్యమైనంతవరకు అధికముల నుండి భరింపవలెననుటయే యని తెలియుచున్నది. కొన్ని పరిశ్రమలలో, ముఖ్యముగా ఇనుము, ఉక్కు పరిశ్రమలలో లాభాలు యిప్పటికి చాలా హెచ్చుగానే యున్నవి లాభాలు అంత యెక్కువగా లేనప్పుడును, ఈ లాభముల నుండి హెచ్చు ఖర్చులను భరింపవీలు నప్పుడును మాత్రమే హెచ్చుధరలు మంజూరు చేయవలెనని ప్రభుత్వమువారు అభిప్రాయపడుచున్నట్లు తెలియుచున్నది. ఈ విధానమునకు అనుగుణముగా ప్రభుత్వము ఉక్కు ధరను టన్నుకు రూ 12 8-0, సిమెంటు ధర టన్నుకు రూ 22-8-0 పెంచ సంకల్పించిరని తెలియుచున్నది. ఇప్పుడు మంజూరు చేయదలచుచున్న హెచ్చుధరలు నామమాత్రములు సరసమైన ప్రతిఫలము నొసంగునవి కావని ఉక్కు సిమెంటు పారిశ్రామికులు వాదిస్తున్నారని ఒప్పించగలిగినయెడల ఈ విషయమున ప్రభుత్వమువారు పునర్విచారింపవచ్చును. (అ. ప్రె)

వాలెస్ నిర్ణయం

(1-వ పేజీ తరువాయి)

లను వాస్తవదృష్టితో విచారించుకోవాలని సూచించారు. అటంబాంబులద్వారానే గాక తటస్థ విధ్వంసక సాధనములద్వారా కూడ ప్రపంచ వినాశన ప్రమాదాన్ని నివారింపగల, నిర్మూలింపగల ఐక్యరాజ్య సమితి యనునది మహోన్నత స్థానమును చేరి ఉన్నదని అన్నారు. పోరాటాలు సాగుచేయువారికి నాగరిక కాలాన్నైన ప్రజలకు యుద్ధాలు చేయడానికి తుదూపలిచ్చే విధానాన్ని తానిదివరకు ప్రతిఘటించానని, ఇకముందు ఆ ప్రతిఘటిస్తానని వాలెస్ ప్రకటించారు.

యూరపును రెండు శత్రుప్రాంతాలుగా విభజిస్తవి గనుక తాను ట్రూమన్ సిద్ధాంతాన్ని, మార్షల్ పథకాన్నికూడా ప్రతిఘటిస్తున్నానని వెల్లడించారు. అమెరికా ప్రస్తుత విధానాన్ని విమర్శిస్తు వాలెస్ ఇలా ప్రకటించారు: "ఆహారధాన్యాలిచ్చి మనపక్కకు తిప్పబడున్న ప్రజలు ఎంతో కాలం మనపక్షాన ఉండరు. తాత్త్వికంగా కృతజ్ఞతను పెల్లడింపవచ్చును కాని మన విధానం వారి స్వాతంత్ర్యాన్ని అపహరిస్తున్నందున వారు త్వరలోనే మనలను ద్వేషింపనారంభిస్తారు."

తాను అధ్యక్షుపదవికి పోటీ చేయబోవుచున్నట్లు వాలెస్ ప్రసంగం పూర్తి కావచ్చేవరకూ ప్రకటించలేదు. ఈ మహాత్తర పోరాటంలో పాల్గొనవలసిందిగా వేలాది ప్రజలు కోరినారనీ, ప్రజలు పురోగాములైయున్నారనీ వాలెస్ ప్రకటించారు.

తాము కొద్దివాటి సైన్యాన్ని సమీకరించి నామని చెల్లడిస్తూ వాలెస్ ఇలా అన్నారు. "సైనికసంఖ్య స్వల్పమే కాని వారు కార్యాచరణకు సంసిద్ధంగా ఉన్నారు. వారి కార్యదీక్ష అమోఘమైనది. సంశయాత్మలు, సైన్యంనుండి వెళ్లిపోవచ్చునని చెప్పాం. అలా వెళ్లిపోయే ప్రతి ఒక రిక్రూటునాన్ని అక్రమించడానికి వేలాదిగ ప్రజలు తయారుగా ఉన్నారు. ఒక న్యాయమైన ఉద్యమం వందసైన్యాల పెట్టు.

"పూర్వం యెన్నడూ మనలను యెరుగొక్కనట్టి ప్రమాదం ఈనాడు మనలను యెరుగొక్కంటున్నది. ఆ ప్రమాదాన్ని ఒక నూతన రాజకీయ సమ్మేళనంద్వారా గాని నునం ప్రతిఘటింపలేము. అందుకు ఒక త్రాత్తరాజకీయ పక్షంకావాలి. ఆ లక్ష్యసిద్ధికే నేను 1948 అధ్యక్షుయెన్నికలో స్వతంత్ర అభ్యర్థిగ పోటీచేస్తున్నాను."

జఫుల్లాఖాన్ ప్రకటన

(1-వ పేజీ తరువాయి)

అంగ్లో "పాకిస్తాన్ మిగిలిన ముస్లింరాజ్యాలతో రాజకీయంగా సన్నిహితంగా వుండాలని కోరుకున్నదేకాని, సమాఖ్య కావాలని కోరటంలేదు," అని జవాబిచ్చాడు.

"మాకు నష్టం కలగనంతవరకూ మేము అన్నిరాజ్యాలతోనూ స్నేహంగానే వుండదలచుకున్నాము. సాధ్యమయినంతవరకూ అన్యాయానికి గురిఅయినవారినే మేము సమర్థిస్తాము. రష్యాపట్ల మావైఖరి స్నేహపూర్వకంగానే ఉంటుంది. ఇండోనీసియాపట్ల మాకు పూర్తి సానుభూతి ఉన్నది. అవసరం వచ్చినప్పుడు వారి ప్రభుత్వాన్ని సమర్థిస్తాము. పాలస్తీనా విషయంలో మా వైఖరి మిగిలిన అరబ్‌రాజ్యాల వైఖరిని బట్టి వుంటుంది." అని అతడన్నాడు.

జునాఘడ్ సమస్య

జునాఘడ్‌లో జోక్యం కలగచేసుకోటానికి ఇండియన్ యూనియన్‌కు చట్టరీత్యా ఏమాత్రమూ అధికారం లేదు. పాకిస్తానులో జునాఘడ్ సంస్థానం సక్రమంగాను, చట్టబద్ధంగాను చేరివున్నది, ఈవిషయమై ఇండియా ప్రభుత్వంతో పరిష్కారం చేసుకోవాలని ప్రయత్నిస్తున్నాము అది సరవేరకపోతే, దానిని అంతర్జాతీయ సంస్థకు ప్రతిపాదిస్తాము.

యుద్ధంద్వారా పరిష్కరించు కోటము నేదానికీ అసలు పరిష్కారమేలేదు. ఐక్యరాజ్యసమితి సభ్యులు ఆత్మరక్షణకు తప్పితే యుద్ధం చేయకూడదు. ఉభయ అధినివేశాల సంత్రదింపులకు భంగంకలుగుతుందనే వుద్దేశ్యంతో, పాకిస్తాన్ జునాఘడ్‌కు ఒక్క సైనికుడినికూడాపంపలేదు.

కాశ్మీర్ సమస్య

"కాశ్మీర్ స్వాతంత్ర్యానికేమీ భంగం రాదనీ, ప్రజల యిష్టానుసారం భవిష్యత్తును నిర్ణయించుకోవచ్చునీ, పాకిస్తాన్ కాశ్మీర్ ప్రజలకు స్పష్టం చేస్తున్నది. పాకిస్తాన్ సైన్యాలు కాశ్మీర్‌లో ప్రవేశిస్తున్నవనీ, అజాద్ కాశ్మీర్ ప్రభుత్వానికి (దుండగుల్ల ప్రభుత్వం) పాకిస్తాన్ సహాయం చేస్తున్నదనీ, చేసిన ఆరోపణలు పూర్తి అబద్ధాలనీ పాకిస్తాన్ ప్రభుత్వం పదేపదే ప్రకటించింది. అజాద్ కాశ్మీర్ ప్రభుత్వము పట్ల పాకిస్తాన్ ప్రజలు వ్యక్తిగతంగా చూపుతున్న అభిమానాన్నికూడా అరికట్టమని ఇండియా కోరుతున్నది.

అజాద్ కాశ్మీర్ ప్రభుత్వాన్ని పాకిస్తాన్ గుర్తించాలంటే తగిన పరిస్థితి ఏర్పడాలి. కాశ్మీర్, జునాఘడ్ సమస్యలు ఇంకా తేలవలసివున్నవి."

భారతప్రభుత్వనిర్ణయం

(1-వ పేజీ తరువాయి)

గిల్జిట్ ప్రాముఖ్యాన్ని వివరిస్తూ సర్ భ్రంబ్రోపే యిలా అన్నారు.

గిల్జిట్‌లోనూ, చుట్టుప్రక్కలా పరిస్థితి అగమ్యంగా ఉంది. సామ్రాజ్యవాది దేశమైన బ్రిటన్, పూర్వకాలంనాటి రష్యా, ఒకప్పుడు గిల్జిట్‌పై కన్ను వేసి ఉంచిన సంగతి మనకందరకూ తెలుసు. అయితే నాటియార్కిస్యా ప్రస్తుతం గిల్జిట్‌పైకన్ను వేసి ఉంచింది లేనిది ప్రస్తుతానికి మేము ఊహించలేము. ఏమైనప్పటికి గిల్జిట్ మంచి కీలకప్రదేశంలో ఉంది.

చెన్నరాష్ట్రానికి ఇండియా ప్రభుత్వ ధాన్య సహాయం

మదరాసు, డిసెంబరు 30: చెన్నరాజధానిలో ఈశాన్య వర్షవాయువు వర్షాలు పడని కారణముగా పంటలుసరిగా పండకుండా రాజధానిలో వసూలుకాగల ధాన్యం నిలవలు తగ్గిపోయిందున ఏర్పడిన గడ్డుస్థితిని దాటుటకు ఇండియా ప్రభుత్వం నుండి సహాయం అర్థించుటకు వెళ్లిన సివిల్ సప్లయిస్ కమిషనరు శ్రీ వి. యస్. హెజ్మాడిగారు ఇండియా ప్రభుత్వంనుండి కొత్తసంవత్సరం మొదటి మూడు నెలలకు 30,000 టన్నుల బియ్యంకోటా సంపాదించగల్గరని తెలుస్తున్నది. ఈకోటా ధాన్యం అపుడపుడు యితర రాష్ట్రాలనుండియు, బయట దేశాలనుండియు రాగలవు. బర్మా నుండి దాదాపు 2800 టన్నుల బియ్యంతో యస్. యస్. బేగం అనే స్టీమరు రాబోవు జనవరి మూడవ వారానికి మదరాసుకు రావచ్చునని ఎంచబడుచున్నది.

రాష్ట్రంలో ధాన్య సేకరణ

25-12-47 వ తేదీతో అంతమైన వారానికి రాష్ట్రంలో జరిగిన ధాన్యసేకరణ లెక్కలు అయిదు జిల్లాలనుండి తప్ప తతిమ జిల్లాలన్నిటినుండి అందినవి. లెక్కలు అందినంతవరకు 8724 టన్నులు బియ్యం సేకరణ అయినట్లు యిప్పటికి తెలిసినది గతవారంలో జరిగిన సేకరణ మాదిరే యీ వారంలో సయితం జరిగియున్నట్లయితే రాష్ట్రం మొత్తంమీద దాదాపు 12000 టన్నుల ధాన్యం యీ వారంలో కూడా లభించవచ్చునని ఎంచబడుచున్నది. గతవారం నికరంగా 11651 టన్నులు వసూలైనవి. ఈ వారంలో పశ్చిమ గోదావరి యందు 3824 తూర్పుగోదావరిలో 2368 కృష్ణాలో 384 టన్నుల బియ్యం సేకరింపబడెను.

రాష్ట్రంలో ధాన్యంనిలవ గతవారంలో నుండిన 128029 టన్నుల మొత్తంనుండి 83362 టన్నులకు యీ వారమున తగ్గియున్నది.

జనవరి నెలలో 15000 టన్నుల మొక్కజొన్నలు విదేశాలనుండి చెన్నరాజధానికి రానున్నవి.

సర్దార్ పటేల్ అస్సాం ప్రయాణం

గౌహతి, డిసెంబరు 29: ఇండియాకు ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్, శ్రీమతి మణిబెన్ పటేల్‌తో విమానంలో డిసెంబరు 31 న గౌహతివస్తాడు. ఇక్కడ ఆరాత్రివుండి, మరుసటి ఉదయం షిల్లాంగ్‌కు ప్రయాణమవుతారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినతర్వాత వీరు అస్సాం రావడం ఇదే మొదటిసారి కాబట్టి ఘన మైనస్వాగతం ఇవ్వడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి. గవర్నర్ సర్ అక్బర్ హైదరీగారుకూడా 31-వ తేదికి గౌహతికి చేరుతారు.

గాంధిజీ హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

రాజువలె తానుకూడా ఒక నిజీ తరాజ్యానికి బద్ధుడై, తన దోగ్రా సైన్యంతో పాటు ప్రభుత్వాన్ని, షేక్ అబ్దుల్లా సలహాలను అనుసరించవలెనని, నేను మహారాజుకు సలహా ఇవ్వటంలో ఆశ్చర్యమేమున్నది?

సంస్థానం యూనియన్లో చేరేటప్పుడు సంతకం చేయబడ్డ ప్రవేశ నిబంధనావళి పత్రంలో మహారాజుకు కొన్ని ప్రత్యేక హక్కులు నిర్దేశింపబడవి. కాని ఆయన ఆ హక్కులను నిలుపుకోవాలనే చూడకుండా, హిందూ రాజధర్మాన్ని అనుసరించి వైనిధంగా తన కర్తవ్యాన్ని సరవేర్చుకోవాలని సూచిస్తున్నాను. నేను చెప్పిన అంశాలు తప్పు అయితే నన్ను సరిదిద్దవచ్చును. హిందూ మతాన్నిగురించి, హిందూ రాజధర్మాన్నిగురించి నాకు తెలియకపోతే నా అభిప్రాయాలను పాటించనక్కరలేదు. అవిధంగా షేక్ అబ్దుల్లాకూడా పొరపడుచున్నా, లేక ప్రజలను ఏకంచేసి శత్రువులను ప్రతిఘటించటం తన శక్తియించిన కార్యమనుకున్నా, ఇజమైన ముస్లింలనై, రాజీనామాఇచ్చి మరొకసమర్థునికి స్థానం ఇవ్వాలి.

ప్రస్తుతం, కాశ్మీ

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్,
మద్రాసు

సమతిపొందిన మూలధనము	రు.	1,00,00,000
వసూలుచేయబడిన మూలధనము	రు.	72,00,000
నిలవబడి, చెల్లింపబడిన మూలధనము	రు.	53,00,000
రిజర్వు ఫండు	రు.	62,00,000

ఈ హెడ్డాఫీసులోను, మద్రాసు రాష్ట్రములో గల యీ బ్యాంకు బ్రాంచీలలోను, మూడు మొదలు ఆరుమాసములవరకు రు. 10,000/-లు కంటే పై మొత్తములకు దినవడ్డీలట్ల ప్రకారము స్థిర డిపాజిట్లు స్వీకరింపబడును:—

3 నెలలకు 2¼% p. a. చొప్పున
4 & 5 నెలలకు 2½% p. a. చొప్పున
6 నెలలకు 2¾% p. a. చొప్పున

ఈ విధంగా తీసుకోబడిన డిపాజిట్లు 30 సెప్టెంబరు 48 తర్వాత నిలవ వుంచనీయబడవు. (బోర్డు అనుమతిని)

ఎన్. గోపాల అయ్యర్, కార్యదర్శి.

విశాఖపట్టణమునుండి రంగూన్ ప్రయాణము

ఎస్. ఎస్. జలదుర్గ విశాఖపట్టణమునుండి రంగూనుకు సుమారు 48-వ నం॥ జనవరిసెల 20-వ తేదీ ప్రాంతములో బయలుదేరును. ఇందులో 3, డెక్ తరగతి ప్రయాణీకులు కర్లవచ్చును.

బర్మాకు వెళ్లదలచిన ప్రయాణీకులందరు, మొట్టమొదట ఆయాసందర్భములను బట్టి, ప్రాపెర్టీ ఆఫ్ ఎమిగ్రెంట్సు విశాఖపట్టణము వారివద్దనుండి, పాస్పోర్టులేని సర్టిఫికెటు గాని, ఇండియన్ ఎమిగ్రేషన్ రూల్సుక్రింద, సెంబరు ఫారములో సర్టిఫికెటుగాని పొంది ఆతరువాత, విశాఖపట్టణములోని బర్మా గవర్నమెంటు ఇమిగ్రేషన్ ఆఫీసరుగారినుండి ఇమిగ్రేషన్ పర్మిట్టు తీసుకొనవలెను.

ఈ ఇద్దరు ఆఫీసర్లు జారీచేసిన డాక్యుమెంట్లు ఆధారము మీదనే టికెట్టు యివ్వబడును. బుకింగ్సు వగైరాలకు:

వి. భానోజిరావు, గరుడ పట్టాభిరామయ్య అండ్ కంపెనీ,
ఏజంటులు: సిండియా స్టీం నావిగేషన్ కంపెనీ, లిమిటెడ్.,
'పోర్టు వ్యూ' హార్బరు మెయిన్ గేటువద్ద, విశాఖపట్టణము.



నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగా వర్ణించునది. నాటకమనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్య ఒకఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, నాటకములు, 25 కథల పుస్తకములు ఇందుకు పేరుపడినవి.

బుక్ షాపులలో దొరుకును. సరస్వతీపవర్ ప్రెస్, రాజమండ్రి

ఒంటె
మార్కు నమ్మకమైనది



నవధారతంలో న్యాయవాదుల సభలో

రాష్ట్రన్యాయవాదులసభలో సూచనలు

మచిలీపట్నం, డిసెంబరు 27: "దేశము స్వతంత్రము పొందగానే న్యాయవాదుల పని తీరిపోలేదు. స్వాతంత్ర్యము వచ్చిన తర్వాతనే న్యాయవాదులపైన ఎక్కువ బాధ్యతఉన్నది. రాష్ట్రప్రభుత్వములలోను, కేంద్రప్రభుత్వములోను నాగు నిర్వహించవలసిన బాధ్యతలు ఎన్నో వున్నవి. చెన్నరాష్ట్రములో న్యాయవాది వృత్తిలో ఆరితేరిన వారనేకులున్నారు. చెన్నరాష్ట్రమునకు చెందిన అల్లాడిరామకృష్ణయ్యగారు కేంద్రప్రభుత్వములో ప్రముఖపాత్ర నిర్వహించుచుండుటయనకు గర్వకారణం. పార్లమెంటరీ జీవితముగడిపదలచిన వారికి న్యాయశాస్త్రము అత్యవసరము. అందుచేతనే ఇంగ్లండు మొదలుగాగల యితరదేశములలో అనేకులు న్యాయవాదశాస్త్రమును అధ్యయనం చేస్తున్నారు. న్యాయవాదశాస్త్రములో ప్రత్యేకశాఖలను (ఉదా: రాజ్యాంగవిధానం, కంపెనీ విధానము మొదలైనవి) ప్రత్యేకించి నేర్చుకొనుట మనదేశములో ఇంకా ప్రారంభమవలేదు. ఒక శాఖ విషయమై ప్రత్యేకశ్రద్ధ తీసుకొనుట అవసరము. ఈ విధానము సత్ఫలితములను యివ్వగలదు. ఈ విషయమై ప్రత్యేకశ్రద్ధ తీసుకోవలసిందని యీవృత్తిలో ప్రవేశించిన యువకులను కోరుచున్నాను. న్యాయనిర్వాహకశాఖనుండి న్యాయవిచారణశాఖ వేరుపరచుటనుగురించిన నివేదికను మీలో చాలమంది చదివేవుంటారు. ప్రభుత్వముగూడ యీ విధానమునే అనుసరింపనున్నది. ఈ విషయమై ప్రభుత్వము ఒక నిర్ణయమునకు రాగానే వాటిని ఆచరణలో పెట్టుదము. అప్పుడు న్యాయవాదులకు మేజస్ట్రేటు ఉద్యోగములు లభించగలవు. ప్రస్తుతము మా మజిస్ట్రేటు ఉద్యోగములను నిర్వహించుచున్నవారి ఉద్యోగములు పోవు. న్యాయవాదులపై క్రమశిక్షణ చర్యతీసుకొను ఈ విషయమై పూర్తిగా న్యాయవాదుల సంఘమునకే వదలిపెట్టవలెను గాని అధికారులు జోక్యముకలుగజేసుకొనరాదని న్యాయవాదుల అభిప్రాయం. కాని దేశములోని న్యాయవాదులందను ఒక సంఘముగా ఏర్పడినగాని యీసమస్య పరిష్కరింపబడదు. రాష్ట్ర న్యాయవిచారణ శాఖనుండి, ఇండియన్ సివిల్ సర్వీసునుండి జడ్జీలను రిక్రూట్ చేయు విధానమును ప్రభుత్వము విరమించవలెనని న్యాయవాదుల సంఘమువారు అభిప్రాయపడుతున్నారని నాకు తెలుసును. ఉన్నవారిలో ఉత్కృష్టులైనవారిని జడ్జీలుగా తీసుకొనుటకు ప్రభుత్వము ప్రయత్నించును. కాని రాష్ట్ర న్యాయవిచారణశాఖ, ఇండియన్ సివిల్ సర్వీసులలోని ప్రతిభావంతులనుగూడ ప్రభుత్వం జడ్జీలుగా తీసుకొనును." అని చెన్నరాష్ట్ర న్యాయశాఖ మంత్రి డా॥ పి. సుబ్బరాయన్ గారు రాష్ట్ర న్యాయవాదుల మహాసభను ప్రారంభించుచు ఉపన్యసించిరి. శ్రీ పప్పుసోమసుందరంగారు అధ్యక్షత వహించిరి. శ్రీ కె. రాజ అయ్యర్ గారిట్లు ఉపన్యసించిరి.

"హిందూదేశ మంతటను తన వృత్తిని కొనసాగించుకొనుటకు న్యాయవాదికి హక్కుండవలెను. ప్రస్తుతము మదరాసు హైకోర్టు న్యాయవాది బొంబాయి హైకోర్టులోగాని, కలకత్తా హైకోర్టులోగాని ఒరిజినల్ కేసులలో వాదించుటకు వీలులేదు. కేంద్రప్రభుత్వ విద్యామంత్రి కొంతకాలముపాటు ఇంగ్లీషే వ్యవహారభాషగా నుండవలెనని అనుట ముదావహం. ఇంగ్లీషు అంతర్జాతీయ భాషగానే కాకుండా కోర్టు భాషగాకూడ ఉండవలెనని నా అభిప్రాయము. న్యాయవాదులదుస్థితులనుగురించి ముచీలవలన కొంతే అలజడి బయలుదేరింది. ఏది ఏమైనప్పటికి న్యాయవాదులందరూ ఒకేపద్ధతి రుసుములు ధరించవలెను. స్వాతంత్ర్యసముపార్జన అనంతరం న్యాయవాదులపైన కార్యకలాపములను యెక్కువ బాధ్యతతో నిర్వర్తింపవలసివున్నది."

ప్రముఖుల సందేశములు

ఈసభ జయప్రదముగా జరుగవలెనని కోరుచు కర్నూలు సందేశములను మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పతంజలి శాస్త్రిగారు, న్యాయమూర్తులు, జి. యస్. వేల్, న్యాయవిద్యామంత్రి యాహ్యాలీ, కె. బి. గణపన్నారుగారును, మద్రాసు ప్రభుత్వ మంత్రి దాని లక్ష్మీనరసింహంగారును రాష్ట్రములోని చాలమంది న్యాయవాద ప్రముఖులును పంపిరి.

శీలం జగన్నాథరావుగారి చిత్రపటావిష్కరణ

మచిలీపట్నం, డిసెంబరు 27: మచిలీపట్నములో సమావేశమైన మద్రాసు రాష్ట్ర న్యాయవాద మహాసభను నేటి సాయంకాలము ముగించుచు సభాధ్యక్షులైన శ్రీ పి. సోమసుందరంగారు న్యాయవాదులను కాలానికి అనుగుణముగా ప్రవర్తించమని [illegible] ప్రజాసేవకులుగా [illegible] సభ్యులు [illegible] ప్రతినిధులు [illegible] సభ్యులకు కృతజ్ఞతా వందనము లర్పించిరి. ఆంధ్రరాష్ట్రము ఏర్పడినప్పుడు కూడా ఆంధ్రులు తమిళులు సోదరులవలె సభ్యులుగా నుండవలెనని కోరిరి.

[illegible] శ్రీ॥ శ్రీ॥ శీలం జగన్నాథరావునాయుడుగారి చిత్రపటమును ఆవిష్కరణ మొనర్చుచు శ్రీ పి. టి. రాజన్ గారు యిలా అన్నారు: జగన్నాథరావు నాయుడుగారి రాజకీయ సిద్ధాంతములు ప్రత్యేక భిన్నధోరణిలో నుండినప్పటికి వారు ప్రజలకును న్యాయవాదులకును అభిమానపాత్రులైరి. వారియందలి సుగుణ విశేషములను యువకులు అనుకరించగలరని ఆశించుచున్నానని చెప్పిరి.

డా॥ పి. సుబ్బరాయనుగారికి సన్మానము

మచిలీపట్నం, డిసెంబరు 27: మదరాసు ప్రభుత్వ మంత్రులు డా॥ పి. సుబ్బరాయనుగారును కూర్మయ్యగారును నిజాం రాష్ట్ర పరిహద్దు ప్రాంతాలలో పర్యటనం చేసి, బెజవాడనుండి నేడు మచిలీపట్టణమునకు విచ్చేసిరి. జిల్లాకలెక్టరును పోలీసు సూపరింటెండెంటును వారివెంట వచ్చిరి. మునూరి శేషగిరిరావుగారు (వకీలు) ఏర్పాటుచేసినవిందు ఆరగించినారు. మదరాసురాష్ట్ర లాయర్ల సభకు విచ్చేసిరి. బందరు మ్యునిసిపాలిటీయున్నూ లోకలుకాంగ్రెసున్ను మంత్రులకు స్వాగతపత్రమును సమర్పించెను. ఈ సన్మాన పత్రములలో ఆంధ్రరాష్ట్రమునకు మచిలీపట్నము రాజధాని నగరముగా నుండుటకు తగియున్నదని సూచించిరి. మచిలీపట్నపు రేవును వృద్ధిలోనికి తెచ్చుటకు పెద్దమొత్తము గ్రాంటుగా మంజూరుకావలెనని సూచించిరి. బందరు మ్యునిసిపాలిటీకి భూగర్భ జలదారులను ఏర్పాటుచేయవలెననియు తారురోడ్లను సిమెంటురోడ్లను దుమ్ముదుమారము లేకుండునట్లుగా వేయించవలెననియు కోరిరి. మచిలీపట్నమునకు కొళాయినీటిని సప్లయిచేయు రిజర్వాయరు ప్రస్తుతము 50 వేల జనసంఖ్యకు మాత్రమే సరిపోవునట్టిదైయున్నదనియు కాని, ప్రస్తుతము జనసంఖ్య 80 వేల వరకు పెరిగియున్నది. గనుక, యీ హెచ్చు జనాభాకు సరిపోవునట్లుగా రిజర్వాయరును పెంపుచేయవలెననియు కోరిరి. వెనుకటి ప్రభుత్వ మంత్రుల కాలములో మ్యునిసిపలు కమిషనర్లకు తీసివేయబడిన అధికారములను కొన్నింటిని తిరిగి యిప్పించవలెనని కోరిరి.

డా॥ సుబ్బరాయనుగారు ప్రత్యుత్తర మొసంగుచు యిలా అన్నారు. కొందరి శీలుర సమస్య విషయములో పండిత నెహ్రూగారు చూపించుచున్న ధైర్యము సంకల్పబలము చాలా శ్లాఘనీయమైనది. ఇండియానుంచి వెడలిపోయినవారు 40 లక్షలుంటారు. పాకిస్థాను నుంచి వెడలి వచ్చినవారు కూడా 40 లక్షలుంటారు. నెహ్రూగారు ప్రపంచములోని రాజ్యాంగవేత్తలలో అగ్రగణ్యులు. అమెరికాలోని మార్షలుగారితోను ఇంగ్లాండులోని బెవినుగారితోను రష్యాలోని మొలటోవుతోను సరిపోల్చదగినవారు నెహ్రూ. పాశ్చాత్య దేశాలలో మరొక సంగ్రామానికి బీజములు నాటబడుచున్నవి. కాని నెహ్రూగారు లోకశాంతి [illegible] ఆంధ్రులు [illegible] కాని [illegible] ప్రయత్నము [illegible] ఇండియాగూడ గవర్నమెంటు పై చెప్పిన పెద్ద వ్యవస్థ సమాస్యలయందు నిమగ్నమై యుండుటవల్ల భౌపాప్రయత్నాలు రాష్ట్ర నిర్మాణమున కిస్సడు పెంటనే పూనుకొనజాలకున్నది. ఆంధ్రరాష్ట్రాభివృద్ధి తన మద్రాసు గవర్నమెంటు ఆమోదించి బలపరచియున్నది. ఉభయసదనములలోను అది ఆమోదించబడెను. రాష్ట్రపరిహద్దులను నిర్ణయించుటకై ఏర్పాటుచేయబడు కమిషనర్ద్వారా పరిహద్దులు సౌహార్దముగా నిర్ణయం కావలవు.

ఆంధ్రులును తమిళులును సోదరులవలె వ్యవహరించాలి. రాష్ట్ర విభజన అయిన తర్వాతకూడా అన్యోన్యముగా ఉండవలెను. మద్యనిషేధమును అమలుపరచుటవల్ల మద్రాసు ప్రభుత్వానికి చాలా ఆదాయము తగ్గిపోయినది ఈ లోటును భర్తీచేయవలసి యున్నది. ఈ మ్యునిసిపాలిటీకి చేయగల్గిన సహాయము స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి చేయగలడు. డా॥ పట్టాభి సీతారామయ్యగారు కాంగ్రెసుకు న్నూ సంస్థానములకున్నూ [illegible] సమస్యలు [illegible] కాని [illegible] ప్రయత్నాలు [illegible] ఇండియాగవర్నమెంటు పై చెప్పిన పెద్ద వ్యవస్థ సమస్యలయందు నిమగ్నమై యుండుటవల్ల భౌపాప్రయత్నాలు రాష్ట్ర నిర్మాణమున కిస్సడు పెంటనే పూనుకొనజాలకున్నది. ఆంధ్రరాష్ట్రాభివృద్ధి తన మద్రాసు గవర్నమెంటు ఆమోదించి బలపరచియున్నది. ఉభయసదనములలోను అది ఆమోదించబడెను. రాష్ట్రపరిహద్దులను నిర్ణయించుటకై ఏర్పాటుచేయబడు కమిషనర్ద్వారా పరిహద్దులు సౌహార్దముగా నిర్ణయం కావలవు.

ఆంధ్రులును తమిళులును సోదరులవలె వ్యవహరించాలి. రాష్ట్ర విభజన అయిన తర్వాతకూడా అన్యోన్యముగా ఉండవలెను. మద్యనిషేధమును అమలుపరచుటవల్ల మద్రాసు ప్రభుత్వానికి చాలా ఆదాయము తగ్గిపోయినది ఈ లోటును భర్తీచేయవలసి యున్నది. ఈ మ్యునిసిపాలిటీకి చేయగల్గిన సహాయము స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి చేయగలడు. డా॥ పట్టాభి సీతారామయ్యగారు కాంగ్రెసుకు న్నూ సంస్థానములకున్నూ [illegible] ఆంధ్రులు [illegible] కాని [illegible] ప్రయత్నము [illegible] ఇండియాగవర్నమెంటు పై చెప్పిన పెద్ద వ్యవస్థ సమస్యలయందు నిమగ్నమై యుండుటవల్ల భౌపాప్రయత్నాలు రాష్ట్ర నిర్మాణమున కిస్సడు పెంటనే పూనుకొనజాలకున్నది. ఆంధ్రరాష్ట్రాభివృద్ధి తన మద్రాసు గవర్నమెంటు ఆమోదించి బలపరచియున్నది. ఉభయసదనములలోను అది ఆమోదించబడెను. రాష్ట్రపరిహద్దులను నిర్ణయించుటకై ఏర్పాటుచేయబడు కమిషనర్ద్వారా పరిహద్దులు సౌహార్దముగా నిర్ణయం కావలవు.

ఆంధ్రులును తమిళులును సోదరులవలె వ్యవహరించాలి. రాష్ట్ర విభజన అయిన తర్వాతకూడా అన్యోన్యముగా ఉండవలెను. మద్యనిషేధమును అమలుపరచుటవల్ల మద్రాసు ప్రభుత్వానికి చాలా ఆదాయము తగ్గిపోయినది ఈ లోటును భర్తీచేయవలసి యున్నది. ఈ మ్యునిసిపాలిటీకి చేయగల్గిన సహాయము స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి చేయగలడు. డా॥ పట్టాభి సీతారామయ్యగారు కాంగ్రెసుకు న్నూ సంస్థానములకున్నూ [illegible]

[illegible] సేవ [illegible]

అనంతరము కూర్మయ్యగారు [illegible] యిలా అన్నారు. గాంధిమహాత్ముడు నిర్మాణ కార్యక్రమము ననుసరించి గ్రామాభివృద్ధి ప్రణాళికను మద్రాసు ప్రభుత్వము తయారుచేసినది. ప్రజాజీవితమునకు గ్రామములే ఆయువుపట్టులు. ద్రవ్యాధారమునుబట్టి బస్తీల సౌకర్యాభివృద్ధులుకూడా గమనింపబడును. మ్యునిసిపాలిటీకి తొలగింపబడిన అధికారములు తిరిగి యివ్వబడును.

మధ్యాహ్నము 1 గంటకు మద్రాసు లాయరుల మహాసభను డా॥ పి. సుబ్బరాయనుగారు ఉపక్రమించిరి.

అటుపిమ్మట సుబ్బరాయనుగారు కూర్మయ్యగారితో సహా దివితాలూకాలో పర్యటన చేయుటకై వెడలిరి. (స్వ.వి.)

నే చెప్పేది అతిశయోక్తి కాదు

మిత్రమా! నేను యిదివరకు బాధపడిన మూదిరిగానే నీవు లివర్ జబ్బుతో బాధపడుతున్నావు. నేను ఎన్నో మందులు వాడాను. అతిశయోక్తి కాదు. లివర్ పిల్స్ నాకు పూర్తిగా గుణమిచ్చింది.

ఒకప్పుడు బాధితుడు.

మద్రాసు రేస్ 1947-48
జనవరి మీటింగు
1-1-48 తేది గురువారము
ది గవర్నర్సు కప్

అశ్వగంధలేహ్యం (బంగారుచేర్చిన) క్షయ. గుండెదడ. మేహము. నిస్సత్తువ. పెద్దమాలికపర్వలో గముల హరించిదాతుపుష్టినిచ్చు పాను రు. 3/8/-లు.

ఏ. వి. ఆశ్రమం, చిరాకోలు.

ఉత్తమమైన రకము! చౌకధర!

విప్పపెట్టెలు

మంచికమిషనుతో "ప్లాండర్డు" మరియు "కా" బ్రాండు విప్పపెట్టెలు చౌకధరలట్లలో దొరకును. కొలది ఏజెన్సీలు మాత్రమే ఖాళీగా వున్నవి. వివరములకు

SOUTHERN INDIA MATCHES MFG. CO.,
(Regd.) CLOSEPET.

అవి గమ్-డిప్డు
అవే ఫయర్‌స్టోన్ Firestone

హార్లిక్స్ "బలహీనతను" ఎట్లుజయించును



హార్లిక్స్ క్రమతప్పకుండ సేవించిన మీచైతన్యమును వృద్ధిపరచును

Copyright: Horlicks Ltd.



శ్రీ జయలక్ష్మి అండ్ కో.,
ఇంజనీర్లు.

ఫోనులు } 40 & 41, ఎర్రపాలు చెట్టివీధి,
నర్సాపాలు } మ. టి. మదరాసు.

ఫాండరి: } 164, హాతీటాకు రోడ్డు,
మ. టి. మదరాసు.

ప్రఖ్యాతిగాంచిన 'స్టార్ బ్రాండ్' డైనమోలు, మోటరు, ఆయిల్ మిల్లులు, పండి మిల్లులు, విడిభాగములు, చెరకు గానుగలు, కాఫీ గ్రైండర్లు వగైరా తయారుచేయువారు. స్టీం & ఆయిల్ ఇంజన్లు పేరుచేరువారు. సరళ పరపడు.

వేపనూనె, ప్రతీరకము పెట్రల్ కాస్టింగ్, అన్ని పెషినరీ పార్టులు ఆర్డరుల ప్రకారము తయారుచేయబడును. సరసమైన చార్జీలు పనితనము గ్యారంటీ. నమూనా కొరకు అడ్డ రిచ్చి మావద్దకు వచ్చి నని కోరుచున్నాము.

అన్ని హవాలకు, అన్ని సమయాలకు

సిరొలిన్ 'రోచ్'ని నమ్మండి

ప్రపంచములలో అన్ని జాగలలో వాడుదురు

కేట్లాగు ఈనాము

వ్యాపారస్థులకు ధారాళమైన కమిషన్ ఇవ్వబడును. మా వద్ద సకలవిధములైన అసలు రంగూన్ కమలములున్ను ఎరుపు, స్కైబ్లూ రాళ్లున్ను సరసమైన ధరకు దొరుకును.

ORIGINAL
ఒరిజినల్
జ్యోతి & సన్‌బ్రెయిట్ డైమండ్సు
JOTHI & SUNBRIGHT DIAMONDS.

కె. అళగియ మణవాళన్ శెట్టి & కో,
అసలు రంగూన్ కమలములు తయారుచేసేవారు.
మరియు గ్యారంటీమైన నగలున్ను దొరుకును.
పెద్ద బజారు. తిరుచినాపల్లి.



కాశ్మీర్ స్నో
స్త్రీ పురుషులకు
చాలముఖ్యమైనది.
నేడే వాడుడు.
Kashmir SNOW
A PRODUCT OF THE NATIONAL TRADING CO., BOMBAY 2.
డిస్ట్రిబ్యూటరులు:
కె. వి. నారాయణరావు అండ్ బ్రదర్సు, బెజవాడ.

50 కాపీ ప్యాకెట్లు అ. 9
గ్రామ రు. 72
వెలకు రు 60/- నుండి రు 100/ లవరకు జీతం మీద కాన్వాపర్లు కావలెను వికటన్ కార్యాలయము, 11-పిడి. మద్రాసు 1

LEPROSY & LEUCODERMA
Acute or chronic - partial or all over the body, treated successfully by our saffure world-wide reputed Herbal home treatment in four weeks Particulars on request, Please Correspond in English.
KAMALA WORKS (A. P.)
Panchpota, Bengal.

బాధ్యతాయుత ప్రభుత్వస్థాపనపై నిజాంమంత్రులతో చర్చ

జరుపగలమని సుబ్బరాయన్‌గారి ప్రకటన

హైదరాబాద్‌లో డిప్యూటీ ఏజెంట్ నియామకం గురించి రాష్ట్ర ప్రభుత్వ వైఖరి

కర్నూలు, డిసెంబరు. 29: "హైదరాబాద్ సంస్థాన పరిస్థితులను, నిజాం సరిహద్దు పరిస్థితులను ఎప్పటికప్పుడు మాకు తెలియజేయుటకు హైదరాబాద్ సంస్థానములో చెన్నరాష్ట్ర ప్రభుత్వము తరపున డెప్యుటీ ఏజెంటు జనరల్‌ను నియమించుటకు అనుజ్ఞ యివ్వవలసిందని ఇండియా ప్రభుత్వమును కోరుచుంటిమి" అని చిన్నరాష్ట్ర హోం శాఖ మంత్రి సుబ్బరాయన్‌గారు కర్నూలు సమీపమున ఉన్న సుంకిసాలవద్ద రాయబారము వచ్చిన ప్రజలకు చెప్పిరి. ఈ రోజు ఉదయం సుబ్బరాయన్, కూర్మయ్య, కాశీశ్వరరావు గార్లు జిల్లా కలెక్టరు బంగారా, డెప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ పార్థసారథి అయ్యంగార్, జిల్లా పోలీసు సూపరింటెండెంటు విజయరంగం నాయుడు, స్థానిక ఎం. ఎల్. ఏలు స్థానిక కాంగ్రెస్ నాయకులతో నిజాం సరిహద్దును పరిశీలించుటకు వెళ్లి సుంకిసాల గ్రామంవద్ద ఆగిరి. ఈ గ్రామములోని ప్రజలకు నిజాం సంస్థానములో భూములున్నవనీ, వాటిని దుండగీడులు దోచుకొంటున్నారనీ సుంకిసాల గ్రామప్రజలు సుబ్బరాయన్ గారితో చెప్పిరి. సంస్థాన ప్రజలు యీ పరిసర గ్రామాలలోకి వచ్చి అలజడి కలిగించుచుండిరనీ, సుంకిసాలవద్ద పోలీసు కాపలా పెట్టవలసిందనీ ప్రజలుకోరిరి. రాష్ట్ర ప్రభుత్వము సంస్థాన విషయములలో జోక్యము కలిగించుకొనుటకు వీలులేదనీ, కాని యీ విషయమును ఇండియా ప్రభుత్వమునకు తెలియజేసెదమనీ సుబ్బరాయన్ గారు చెప్పిరి. ఆయన, యింకా యిలా చెప్పిరి: "హైదరాబాద్‌లో ఇండియా ప్రభుత్వ ఏజెంటు జనరల్‌గా శ్రీ మున్షి గారు నియమించ బడినారని మీ కందరకును తెలుసు. వారికి యీ విషయములన్ని పూర్తిగా తెలుసును. హైదరాబాద్ పరిస్థితులను, సరిహద్దు పరిస్థితులను ఎప్పటికప్పుడు వారు తెలియజేయుటకు హైదరాబాద్‌లో చెన్నరాష్ట్ర ప్రభుత్వము తరపున డెప్యూటీ ఏజెంట్ జనరల్‌ను నియమించుటకు అనుజ్ఞ యివ్వవలసిందని ఇండియా ప్రభుత్వమును కోరుచుంటిమి. మిమ్మలను రక్షించుటకు ప్రభుత్వము అన్నివిధముల తగిన జాగ్రత్త తీసికొన్నది. మీకు ధైర్యము కలిగించుటకు, కర్నూలులో మలబార్ స్పెషల్ పోలీసులు, సాయుధ రిజర్వు పోలీసులు నియమించ బడిరి. మీరు మాత్రము ధైర్యముగా నుండవలెను. భయమునకు ఏమాత్రము తావు యివ్వద్దు. ప్రభుత్వములో నమ్మకముంచండి. యూనియన్ ప్రజలు ప్రమాదములో చిక్కుకొనుట ఇండియా ప్రభుత్వము సహించలేదని నావిశ్వాసము" తరువాత మంత్రులు సపరివారంగా తిరిగి కర్నూలు వచ్చిరి. నిజాం సరిహద్దుగ్రామాలలోని గ్రామోద్యోగులు సుబ్బరాయన్ గారివద్దకు రాయబారమువచ్చి, నిజాంసంస్థానమునకు చెందిన సరిహద్దు గ్రామములలో చెన్నరాష్ట్ర ప్రభుత్వమునకు రావలసిన నీటిపన్నువసూలుచేయుటకు వీలులేకుండా ఉన్నదనీ, స్థానిక రెవెన్యూఉద్యోగులుపన్నువసూలు చేయవలసిందని వత్తిడి చేస్తున్నారనీ చెప్పిరి. సంస్థానపౌరులు కొంతమంది యూనియన్ గ్రామములలోకివచ్చి అలజడి కలిగిస్తున్నారనికూడ చెప్పిరి. యూనియన్ గ్రామములోకివచ్చి అలజడి కలిగిస్తున్న సంస్థాన పౌరులపై ప్రభుత్వము తగినచర్య తీసుకొ[illegible] సుబ్బరాయన్ గారు చెప్పిరి. నీటి విషయమై నిజాం ప్రభుత్వముతో చెన్నరాష్ట్ర ప్రభుత్వము సంప్రదింపులు జరపవలదనీ, అంతవరకు సరిహద్దు గ్రామ గ్రామోద్యోగులు నీటిపన్ను వసూలుచేయుటకు సంస్థానములోకి వెళ్లనవసరము లేదనీ సుబ్బరాయన్ గారు చెప్పిరి. తరువాతి సుబ్బరాయన్ గారు పత్రికావిలేఖరులను కలుసుకొని, నిజాం ప్రభుత్వము అరెస్టుచేసిన కర్నూలుపట్టణ కాంగ్రెసుసంఘ కార్యదర్శి శ్రీ టి. ఇ. రామచంద్రాశర్మ ప్రభృతుల విడుదలకారకు చేస్తున్నారా ప్రభుత్వము అవసరముగ చర్యలు తీసుకొనుచున్నదని చెప్పిరి. సరిహద్దు రక్షణవిషయమైగూడ తగుచర్యలు తీసుకొనబడునని చెప్పిరి. నిజాం సరిహద్దు జిల్లాలోని ప్రజలకు రాయభారములు భరించుటకు లైసెన్సు లిచ్చిదరాదని పత్రికా విలేఖరులడుగగా అవిషయమై స్థానికాధికారులకు ఉత్తరువులు పంపబడినవని సుబ్బరాయన్ గారు చెప్పిరి. (స్వ. వి.)

సుబ్బరాయన్ మునగాల పరగణాలలో సంచారం

బెజవాడ, డిసెంబరు 27: చెన్నరాష్ట్ర పోలీసు, మంత్రి డా॥ సుబ్బరాయన్, పేములకూర్మయ్యగార్లు అయ్యదేవర కాళేశ్వరరావు, మూకల నిరంజనరావు, కాకాని వెంకటరత్నం, శేటిబాబయ్య, డా॥ బి. వి. ఎన్. నలపతిరావు ప్రభృతులతో నిజాంసరిహద్దు గ్రామములను పరిశీలించుటకు యిక్కడినుండి నెల్లిరి. జగ్గయ్యపేట తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు బిందు చేసెను.

మునగాల కమాందారి బంగళాలో మంత్రులకాక సందర్భమున ఒక బహిరంగసభలో కాంగ్రెసువాదులు, కమ్యూనిస్టులు కూడ పాల్గొనిరి. సభకు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు అధ్యక్షత వహించిరి. హైదరాబాద్ నవాబు ప్రజాభిప్రాయమును త్రోసిపుచ్చిన, జునాఘడ్ నవాబుకు పట్టిన గతే పట్టునని కాళేశ్వరరావుగారు తమ ఉపన్యాసములో చెప్పిరి.

డా॥ సుబ్బరాయన్ గారు తమ ఉపన్యాసమును ప్రారంభించుటకు ముందు సభయందు ప్రదర్శింపబడిన ఎర్రజండాలను తీసివేసిన గాని తాను ఉపన్యసించనని చెప్పిరి. శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారి కోరికప్రకారం కమ్యూనిస్టులు ఎర్రజండాలను తీసివేసిరి. సభలో మహాత్మా గాంధికి జై అని కొందరును, సి. సి. జోషికి జై అని కొందరును కేకలు వేసిరి. డా॥ సుబ్బరాయన్ గారు మాట్లాడుచూ ప్రపంచములో కెల్ల బుద్ధుడు, క్రీస్తు తరువాతి మహాత్ముడే గొప్పవాడని యీ, అటువంటి మహాత్ముని భావాలతో సమానముగా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి అయిన పి. సి. జోషిని పోగడటం హాస్యాస్పదమని యీ చెప్పిరి. ప్రస్తుత క్లిష్ట పరిస్థితిని అధిగమించుటకు గాంధిగారి ఆర్థిక ప్రణాళిక ఒక్కటే ఉత్తమమైనదని సుబ్బరాయన్ గారు చెప్పిరి. కమ్యూనిస్టుపాలు వారు యీ ప్రాంతములో దౌర్జన్య ప్రచారము చేయుచున్నారని నందిగామ తాలూకా కాంగ్రెస్ వారు సమర్పించిన వినతిపత్రములో తెలియజేయబడెను. ఈ విషయము నిజమైనయెడల ఇటువంటి దుష్ప్రచారమును తుదముట్టించుటకు ప్రభుత్వము పూనుకోవలదని సుబ్బరాయనుగారు హెచ్చరించిరి. నిజాంగూండాల దౌర్జన్య చర్యల నరికట్టుటకు ప్రభుత్వము తగిన చర్యలు తీసుకొన్నదనీ, అనవసరంగా ప్రజలు భయపడవద్దనీ పోలీసు మంత్రి చెప్పెను. త్వరలో నిజాం మంత్రులు మదరాసు మంత్రులు సమావేశ మవుతున్నారనీ, అప్పుడు బాధ్యతాయుత ప్రభుత్వస్థాపనావశ్యకతనుగురించి చెప్పదలచితిమని సుబ్బరాయనుగారు చెప్పిరి. ప్రజాభిప్రాయమునకు వ్యతిరేకముగా నిజాం నవాబు ప్రవర్తించలేడనికూడ సుబ్బరాయనుగారు చెప్పిరి. కూర్మయ్యగారు మాట్లాడుచు, నిజాం సరిహద్దు విషయమై ప్రభుత్వము తగిన బందోబస్తు చేసినదని చెప్పిరి. తరువాత మంత్రులు మునగాల నుండి తిరిగి బెజవాడవచ్చిరి. శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు మంత్రులకు విందు చేసిరి. (స్వ. వి.)

వ్యవసాయఆర్థికశాస్త్రజ్ఞులసభ

శాంతినికేతనం, డిసెంబరు 27: అఖిల భారతవ్యవసాయ ఆర్థికశాస్త్రజ్ఞుల 18 వ వార్షికసమావేశ ప్రతినిధులకు ఆహ్వానసంఘాధ్యక్షుడు రతీంద్రనాథ టాగూరుగారు స్వాగతంబొసుగుతూ ఈ విధంగా ప్రసంగించారు. "భారతదేశం స్వాతంత్ర్యాన్ని సాధించుకొన్నను ప్రభాతసమయంలో మీరు ఇక్కడ సమావేశమవుతున్నారు. గ్రామవుద్ధరణ కార్యక్రమంలో మేము ఇక్కడ గత పాటికసంవత్సరాల నుంచీ సాగిస్తున్న కృషికి అమోఘమైన ఫలితాలను వేటిని నిదర్శనపూర్వకంగా చూపించలేకపోతున్నాము. ఉడతాభక్తిగా చేయగలిగిందేదో చేస్తున్నాము. ఈ శాంతి నికేతనావరణంలో మీరు లీ సమావేశాన్ని జరపడం ముదావహమైన విషయం." బొంబాయి ఆర్థికమంత్రి వి. ఎల్. మెహతాగారు సభకు అధ్యక్షత వహించారు. నూతన సామాజికవ్యవస్థను స్థాపించాలంటే కష్టపడి దున్నేవాడికే భూమిసంక్రమించేటట్లు చేయడం అవసరమని మెహతాగారు తమ అధ్యక్షోపన్యాసంలో ఉద్బోధించారు. కొన్నికొన్ని గ్రామాలను కలిపి సమిష్టి అగ్రవ్యాన్ని స్థాపించడం అవసరమనికూడా సూచించారు. శ్రీమతి లేణుకతే సమావేశానికి ప్రారంభోత్సవం జరిపింది.

కె. ఎం. మున్షిగారు

మద్రాసు, డిసెంబరు 30: హైదరాబాదులో ఇండియా ప్రభుత్వం ఏజెంటు జనరలుగ నియమింపబడిన శ్రీ. ఎం. మున్షిగారు, భార్యా లీలావతిమున్షిగారు సోమవారం ఉదయం మదరాసు వచ్చిరి. ఆమె అ. భా. మహిళాసభకై వచ్చెను.

దేశంలో సంపూర్ణమైన శాంతి

ప్రజాభ్యుదయ సాధనకు అవసరం

సర్దార్ పటేలు ఉద్ఘాటన

న్యూఢిల్లీ, డిసెంబరు 29: సామాన్య ప్రజల జీవన ప్రమాణాభివృద్ధికి ప్రభుత్వం తలపెట్టిన పథకాలను కొనసాగించవలెనంటే దేశంలో సంపూర్ణమైన శాంతి, వివిధ మతవర్గముల మధ్య సామరస్యం అత్యంతావశ్యకమని భారత అధినివేశ ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇక్కడికి పదిమైళ్ళ దూరంలో ఉన్న మెహరౌలీలో ఒక పతనాలయ ప్రారంభోత్సవం సందర్భమున జరిగిన బహిరంగసభలో ఉపన్యసించుచు చెప్పిరి.

సంక్షుభిత పరిస్థితులు, అశాంతి తమ ప్రయోజనమునకు నష్టదాయకమని ప్రజలు గుర్తించాలని సర్దార్ పటేల్ హెచ్చరించారు. పోరాడే కాంక్షప్రభుత్వమునకే వదలివేయుమని, భారతదేశపు అసలు శత్రువును తాకేవిధిచ్చి పోరాడేదమని ఉపప్రధాని చెప్పారు. దారిద్ర్యాన్ని దేశం నుండి పారద్రోలి ప్రజలు జీవింపకలుగునట్లు పరిస్థితుల నేర్పాటు చేయవలెనను సంకల్పముతో పరాయి ప్రభుత్వంపై పోరాటం సాగించుట జరిగిందన్నారు. ప్రజలు ఇంకా దరిద్రులుగా నేడుండి, జాతీయప్రభుత్వం ఏర్పడినందువల్ల ఎలాంటిమార్పు కన్పించకపోతే స్వాతంత్ర్యాన్ని సంపాదించి నందువల్ల ప్రయోజనము ఏమిందని సర్దార్ పటేల్ ప్రశ్నించారు.

అసలు జరుగవలసినపని పూర్తికాలేదనీ అసలది ఇంక ప్రారంభంకావలసి ఉన్నదనీ తెలిపినపిమ్మట ఉపప్రధాని ఇలా వివరించారు: "ఆగస్టు 15 నుండి ఇప్పటి వరకు ఉన్న వ్యవధి చాలా తక్కువ. అది అనేక ప్రమాదములతో కూడిఉన్నది. కాని ఆ కొద్ది వ్యవధి కూడా మతకలహాలతో గడిచిపోయింది. మెహరౌలీప్రజల దారిద్ర్యాన్నిగురించి స్థానికకాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ప్రకటించారు. కాని ప్రభుత్వం ఏదైనా చేయాలంటే ముందు ఆ పనికి తగిన వాతావరణం ఏర్పాటుకావాలి. ఏచర్య తీసుకోవడానికైనా ముందు మన సంగతి సవ్యంగా సరిగ్గా ఉండాలి.

"ఇదివరకు ఇక్కడ చాలామంది మస్లిములు ఉంటూఉండేవారు. ఇప్పుడు వారందరూ వెళ్లిపోయినారు. భారత రాజధానియైన ఢిల్లీలోనూ ఇలాగే జరిగింది. అది చాలా శోచనీయం. మతకలహాలవల్ల పరాయిదేశాల్లో మన పేరుప్రతిష్ఠలు దెబ్బతిన్నవి. భారతీయులు వారి స్వభావాలను వారు చక్కదిద్దుకోలేనివారనే అభిప్రాయం అక్కడ ఏర్పడింది.

"భారతప్రభుత్వశక్తి సామర్థ్యాలు, సాధనసంపత్తి అంతాకూడా శాంతి భద్రతల సంరక్షణకై వినియోగమైపోతూ ఉండగా ప్రజలజీవితస్థితిని పూర్తిగా మార్చివేయాలనే ఆశలన్నీ ఉడిగిపోయినవి. మీరు ప్రభుత్వంతో సహకరించాలి. ప్రభుత్వం మిమ్మల్ని కోరేవల్లా దేశంలో శాంతికి భంగం కలుగకుండా చూడవలసిందనే. ఈకల్లోలాలవల్ల భారతదేశ ఆర్థికనీతి తారుమారయ్యేటట్లున్నది. చాలా ఇబ్బందిగా ఉంటున్నది. కాశ్మీరు చర్యలక్రిందనే రోజుకు నాలుగులక్షల రూపాయిలు ఖర్చవుతున్నదని మీరు గ్రహించాలి. కాశ్మీరులో ఇప్పుడు సాగిస్తున్న కార్యకలాపాన్ని కొనవరకూ సాగిస్తాము. మన భూభాగంలో ఒక్క అంగుళం నేలనైనా ఇతరులకు ఇవ్వం.

"పాకిస్తాన్ ఏర్పాటైపోయింది. అక్కడికి పోదల్చుకున్న ముస్లింలందరూ వెళ్లిపోయినారు. ప్రజలీవిషయాన్ని గుర్తించాలి. భారతదేశంలో ఉండదలుచుకొన్న వారిని ఏకారణంగానూ మనం వెళ్లిపొమ్మనలేము. మనమధ్యనున్న ప్రతిముస్లిమూ తనకేమీ భయంలేదనే నిబ్బరంతో జీవించ కలిగేటట్లు చేయాలి. మీపైన దురాక్రమణ జరిగితే భేషుగ్గా ప్రతిఘటించండి. కాని స్త్రీలను, పిల్లలను ఆస్పత్రులలో ఉన్న రోగులను హత్యచేసే పైశాచిక కృత్యాలకుమాత్రం దిగరాదు."

న్యూయార్కు దూది

న్యూయార్కు, డిసంబరు 29:

జనవరి	35.77/	నా॥ మార్చి 35.95/35.96
మే	35.74/35.75	జూలై 34.63/34.63
అక్టోబరు	31.75/31.75	డిసంబరు 31.24/31.24
మార్చి	30.95/	నా॥ మే 30.70/ నా॥

మిడ్లింగ్	హోజరు	36.07
మార్చి	(గరిష్ఠధర)	35.98
	(కనిష్ఠధర)	35.74



ఫెర్టిలైజర్సు & కెమికల్సు తిరువాన్కూర్ లిమిటెడ్., ఆల్వాయి.
(తిరువాన్కూరు స్టేట్‌లో స్థాపితము: మెంబర్ల లయబిలిటీ మితవరుపబడినది.)
మేనేజింగు ఏజంట్లు:
శేషశాయి బ్రదర్సు, (తిరువాన్కూర్) లి॥
తిరువనంతపురం.

FACT

ధన్వంతరి వైద్యశాల

హెడాఫీసు:
తొడుపూజ (తిరువాన్కూరు)
బ్రాంచీ: 57, తంబుచెట్టివీధి, మద్రాసు
ఇతర బ్రాంచీలు:

బ్రాంచీలు: అలెప్పె, ఆల్వాయి, అత్తింగల్, కొచ్చిన్, కాలికట్, వెంగనచెర్ల, యెడప్పల్లి, యెర్నాకులం, యిరట్టుపేట, కాయంకులం, కంటార్, కొట్టాయం, కొత్తరకార, కొత్తమంగలం, కొత్తటుక్కులం, మావెలికార, ముండకాయము, మూవట్టుపూజ నగర్‌కోయల్, నెయ్యట్టింకార, పళని, పలూర్, పెరంబవూర్, పెరోంబం, పొంకున్నం, పూంజార్, పొందలం, పునలూర్, క్విలాన్, షెర్‌టాలై, శక్కుళం, తిరువల్ల, త్రిచూరు, త్రివాండ్రం, త్రిపేంద్రం, వైకం, వడకాంచేరి.

మా ప్రసిద్ధౌషధములు

చ్యవనప్రాశ
దేహమునకు, నరములకు మంచి పటుత్వమిచ్చి, ఊపిరితిత్తులు, గుండె జబ్బులను నివారించుటానికి, వేయేలకి ఈ చ్యవనప్రాశ వాడినచో, శరీరము యావత్తు చక్కబడును.

క్షీరబల
101 సార్లు ఆవర్తితము ఎటువంటి స్థితిలో నున్న క్షీణవాతము నైనను పోగొట్టి కొద్ది కాలములో శరీరమునకు మంచి పటుత్వమిచ్చును. కోరినవారికి ఇంగ్లీషులో గాని మళయాళంలో గాని క్యాటలాగు ఉచితముగా పంపుదుము.

కుంతలకాంతి
మంచి హెయిర్‌టానిక్కు. చర్మమును కురుపులను మాపును. చుండ్రు, తలవెండ్రుక్కలూడుట, పోగొట్టును, పెరుగుటచల్లదనమిచ్చును, హాయిగా నిద్రపట్టించును, జ్ఞానశక్తి వృద్ధివరచును, సహజమైన తలవెండ్రుకలు అందమును, ముఖలావణ్యమును నిలబెట్టుకొనుటకు శ్రీలకిది వరప్రసాదము.

జాబులు యింగ్లీషులో వ్రాయవలెను.

ధన్వంతరి వైద్యశాల
H.O. THODUPUZHA, (TRAVANCORE STATE)

దీనినేకోరుదు...

"EVEREST" TRAFFORD SHEETS OR "CROWNIT" "SUPERTHIRTEEN" ASBESTOS CEMENT SHEETS

"ఎవరెస్ట్"
"ట్రాఫర్డ్ షీట్లు"
లేక "క్రౌనిట్"
"సూపర్ థర్టీన్"
ఆస్బెస్టాస్ సిమెంటు షీట్లు.

ఇండియా మరియు పాకిస్తాన్‌లో 14 సంవత్సరములకు పైమాటి యీ శకములు వాడబడునవి. ఇవి చెడిపోవని మీకు తెలుసును.

యూనైటెడ్ స్టాన్ సిమెంట్ లిమిటెడ్, బొంబాయి - కలకత్తా - మద్రాసు.



మెలిట్రాన్
టానిక్
ది ట్రావాంకూర్ సుగంధద్రవ్య కెమికల్సు లిమిటెడ్.
తిరువనంతపురం.
సెక్రటరీస్ & ట్రెజరర్సు: ప్యారీ & కంపెనీ, లిమిటెడ్.

The Time Factor—



సైన్యంలోను, నావికదళంలోను కాంప్రామ్యాసు.

కాంతి లోలోను, యుద్ధంలోను, వేలకొలది 'వెస్టెండ్' గడియారాలు సైన్యానికి, నావిక, వాయుదళాలకు, ప్రజలకు అమ్మబడినవి. ప్రతి రంగంలోను అవి ఎటువంటి వివిధవాతావరణ పరిస్థితులలో గూడ, తూచ తప్పకుండ క్రైం సరిగా చూపుచూ, వాటి నమ్మకమును పూర్తిగా రుజువుపరుచుకొన్నవి వారిని మీరు గూడ అనుసరించి 'వెస్టెండ్' గడియారమునే కొనండి. అందరి అభిరుచులకు అందుబాటుకు సరిపోయే కావలసినంత స్టాకు త్వరలోనే రాగలదని ఆశిస్తున్నాము.

వెస్టెండ్ వాచ్ కంపెనీ, బొంబాయి అండ్ కలకత్తా.

WEST END WATCH Co.
BOMBAY CALCUTTA

జోధ్‌పూర్ కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్.

(జోధ్‌పూర్ వ ఫైనలులో ఇన్‌కార్పొరేటు చేయబడినది. మే బర్లవాయిత పరిమితమైనది.)
హెడ్ ఆఫీసు: జోధ్‌పూర్ గేట్, జోధ్‌పూర్. చేర్మన్: నారాయణలాల్ బక్‌షీలాల్.
చెల్లించబడిన మూలధనం రు 1,00,00,000 | చెల్లించబడిన మూలధనం రు 50,00,000
రిజర్వుఫండు రు 3,50,000

సేవింగ్సు బ్యాంకు అకౌంటు:-సేవింగ్సు బ్యాంకు అకౌంట్లమీద రూపాయల రాజ్యములో రు 20,000/-లవరకు, రోజువారీ నిలవలమీద సాలుకు 1% వంతును గాని కనీసపు నెలవారీ నిలవలమీద సాలుకు 1½% వంతును గాని, డిపాజిటర్ల యిష్టప్రకారము వడ్డీ యివ్వబడును. సేవింగ్సు బ్యాంకు డిపాజిటర్లు-వారానికి రు 1,000/-లకు మించకుండ, రెండుసార్లు చెక్కుల ద్వారా సొమ్ము తీసుకొనవచ్చును. అన్నిరకముల బ్యాంకింగువ్యాపారము చేయబడును.

టి. నాగేశ్ రావు, ఏజంటు, మద్రాసు బ్రాంచి, 26, గోవిందప్ప నాయక్ స్ట్రీట్
సి. హెచ్. దివాన్జీ, మేనేజరు.

BEARS'
ELEPHANT
CIGARETTES



బేర్సు
ఎలిఫెంట్
సిగరెట్లు
10 సిగరెట్లు
2½ అణాలు
కనిగరెట్టు ఒకకాని.

THOMAS BEAR & SONS, LONDON

నిజాం సరిహద్దు గ్రామాల్లో పర్యటన

మద్రాసు మంత్రులకు గుంటూరులో అపూర్వ స్వాగతం

గుంటూరు, డిసెంబరు 28: చెన్నరాష్ట్ర మంత్రులు సుబ్బరాయన్, కూర్మయ్యగార్లు బెజవాడనుండి రైలుమీద యీరోజు ఉదయం యిక్కడకువచ్చిరి. స్థానిక ప్రభుత్వ ఉద్యోగులు, కాంగ్రెస్ నాయకులు, ముస్లిం నాయకులు మంత్రులకు స్టేషనువద్ద ఘనమైన స్వాగతమిచ్చిరి. మంత్రిద్వయము వెంటనే మోటారుమీద, జాతీయముస్లిములు ఏర్పాటుచేసిన విందులో పాల్గొనుటకు నంగడిసుంటకువెళ్లిరి. షేక్ మౌలీ ఖాకీర్ సాహెబ్‌గారు మంత్రులకు స్వాగతమిచ్చుచు, జాతీయముస్లిములు ఇండియన్ యూనియన్ ప్రభుత్వముపట్ల, చెన్నరాష్ట్ర ప్రభుత్వముపట్ల కాంగ్రెస్‌పట్ల ఎప్పటిమాదిరిగానే విశ్వాసము ప్రదర్శించగలరని చెప్పిరి.

దేశముఖిభజించుబడినందుకు విచారిస్తున్నానని, రాజాజీ ప్రణాళిక ప్రకారమైనా విభిజన ఒక్క పరిపాలనలోమాత్రమేగాని, ఇండియా సైన్యములో మాత్రముకాదని ఏది ఏమైనప్పటికీ పాకిస్థాన్ పేరు ప్రఖ్యాతులు పొందవలెనని ప్రతి కాంగ్రెస్‌వాని కోరినట్లుగా తానుకూడకోరుతున్నానని సుబ్బరాయన్‌గారు చెప్పిరి. రెండు అధినివేశములు ఏకమత్యముగానుండుట సద్భావము ద్వారానే సాధ్యమవగలదని సుబ్బరాయన్ గారనిరి. ముస్లిములు ప్రభుత్వముతో అన్ని విధముల తోడ్పడిన పక్షంలో ప్రభుత్వము అల్పసంఖ్యాకులపట్ల ఔదార్యము ప్రదర్శించగలదని కూర్మయ్యగారు హామీ నిచ్చిరి.

తరువాత అంజుమన్ భవనము వద్ద సభాం, మహమ్మద్ మస్తాన్‌గార్లు మంత్రిద్వయమును పుష్పహారాలంకృతులనుచేసిరి. మహమ్మద్ మస్తాన్‌గారు అంజుమన్ తరఫున ఒక నివేదికను సభాంగాను స్వాగతపత్రమును మంత్రులకు సమర్పించిరి. ఆంధ్రదేశములోని ముస్లిములు పూర్వము మాదిరిగానే ఇండియన్ యూనియన్ ప్రభుత్వము పట్ల జాతీయపక్షముపట్ల విశ్వాసము చూపించగలరనీ, ఆంధ్రా ముస్లిములకు హైదరాబాద్ సంస్థానముతో యెటువంటి సంబంధములేదనీ, హైదరాబాద్ విషయమై చెన్నరాష్ట్ర ప్రభుత్వము తీసుకొనుచర్యలతో ఆంధ్రా ముస్లిములు సహకరించగలరనీ, స్వాతంత్రపత్రములో వివరించబడెను. ముస్లిముల గృహములను సోదాచేయుట, వారిని నిరాయుధులుగ జేయుట ముస్లిములలో అసంతృప్తి కలిగించిందని. మతములవారీగా ఉద్యోగములిచ్చు విషయంలో ప్రభుత్వము పునరాలోచించవలసిందని కోరిరి.

ముస్లింలీగ్ విధానములో ఇంత సరుతరమైన మార్పు వచ్చినందుకు సుబ్బరాయన్‌గారు ముస్లిములను అభినందించిరి. మతప్రాధాన్యమును విడనాడి ముస్లింలీగ్ ఇంకా మార్పు చెందవలదని విశ్వసిస్తున్నానని సుబ్బరాయన్‌గారనిరి. సుబ్బరాయన్‌గారింకా యిలా అనిరి.

"పరిస్థితులను బట్టి ముస్లిం గృహములను సోదాచేయవలసిన అవసరమేర్పడినది. ముస్లిం లీగ్ సభ్యులు ఇండియన్ యూనియన్ ప్రభుత్వముపట్ల భక్తివిశ్వాసములతో ప్రవర్తించగలమని హామీ యిచ్చినందుకు సంతోషించుచున్నాను. హైదరాబాద్‌లో ఇండియా ప్రభుత్వ ఏజెంటు జనరల్‌గా శ్రీ కె.ఎం. మున్షీగారు నియమింపబడుటచే సంస్థానపరిస్థితులు త్వరలో చక్కబడగలవని ఆశిస్తున్నాను. ప్రజాభిప్రాయానుసారం ఇండియా యూనియన్‌లో చేరుట వినాగా నిజాం నవాబుకు వేరొకదారిలేదు. కాశ్మీరువిషయంకూడ యింతే. ప్రజాభిప్రాయం తీసుకొనబడును. ప్రజలు తమ యిష్టము వచ్చిన అధినివేశంలో చేరవచ్చును. కాశ్మీర్ సంస్థానం ఏ అధినివేశంలోనైనను చేరు విషయమై అంత్యనిర్ణయం ప్రజలదే. కాశ్మీర్ ప్రజలపై దుండగీడులు పెద్ద ఎత్తున దాడులు జరుపుచున్నారు. నిజాం నవాబు ప్రజాభిప్రాయమును పెడచెవిని పెట్టక, త్వరలో ఇండియన్ యూనియన్‌లో చేరగలనని విశ్వసిస్తున్నాను. ఈ దేశ భాగ ద్వితీయభాగమగాకే ఉండుట కాని ప్రభుత్వకార్యక్రమములు ప్రాంతీయభాగాలుగా కొనసాగింపబడును. ముస్లింలందరు ప్రాంతీయభాగమే స్వీకరించుట అర్థరహితం, తమిళదేశంలో యీ సమస్యేలేదు. ఎందుకనంటే అక్కడి ముస్లింలందరు తమిళమే మాతృభాష." రాజకీయంగా ముస్లిం లీగు సభ్యులు ఏ పక్షమునైనను అవలంబించవచ్చునని, కాని ప్రభుత్వం మతసంస్థలను అదుపుచేయనని సుబ్బరాయన్‌గారు ముస్లిం లీగు సభ్యులను హెచ్చరించిరి. పలువురు గారు వందనము లర్పించిరి.

వెంటనే సుబ్బరాయన్‌గారు కొటారుమీద బేగంపేట కొండ వెంకటప్పయ్య పంతులుగారిని దర్శించుటకు వెళ్లిరి. హైదరాబాద్ పరిస్థితినివరించి మంత్రిగారు దేశభక్తునితో అరగంటసేపు సంభాషించి. తరువాతి మంత్రి ద్వయము పరిహద్దు ప్రాంతములను పరిశీలించుటకు వెళ్లిరి.

గుంటూరులో డా॥ సుబ్బరాయనుగారు

గుంటూరు, డిసెంబరు 28: మద్రాసు ప్రభుత్వ మంత్రి డా॥ పి. సుబ్బరాయనుగారు నేను సాయంకాలము గుంటూరులో జరిగిన బహిరంగసభయందు ఉపన్యసించుచు యిలా అన్నారు.

మతాభిమానముతో కూడిన రాజకీయ పక్షములుండుటకు మద్రాసు ప్రభుత్వ మంగీకరింపజాలదు. ముస్లింలీగులోని వారు ఏ రాజకీయ పక్షములోనైనను వారి యిష్టానుసారము చేరవలెనని కోరుచున్నాను. వారుకూడా త్వరలోనే మంత్రి పదవులకు రాగలరని ఆశించుచున్నాను. నిజాంసంస్థానమునందు ఇండియా ప్రభుత్వపు ఏజంటు జనరలుగా కే. యం. మున్షీగారు నియమింపబడుట సంతోషదాయకము. నిజాం సంస్థానము త్వరలోనే ఇండియా అధినివేశప్రభుత్వములో చేరగలదు. అత్యధికసంఖ్యాకులైన ప్రజల కోరికలను త్రోసివేయుటకు నిజాముప్రభుత్వమునకు సాధ్యము కాజాలదని నా నమ్మకము.

సరిహద్దుగ్రామాల పర్యటనం

గుంటూరు, డిసెంబరు 29: ఈ జిల్లాలోని సరిహద్దు గ్రామములను పరిశీలించుటకు మంత్రిద్వయము నిన్న యిక్కడనుండి వెళ్లెను. స్థానిక ఎం. ఎల్. ఏ. లు మంత్రులను అనుసరించిరి. సత్తెనపల్లిదగ్గర మంత్రులకు ప్రజలు ఘనమైన స్వాగతమిచ్చిరి. మంత్రుల పర్యటన సందర్భములో అనేక సరిహద్దు గ్రామముల ప్రజలు, రామన్న ఆపదనుగురించి చెప్పి స్వరక్షణార్థము ఆయుధములివ్వవలసిందని సుబ్బరాయన్‌గారినికోరిరి. ఈ విషయమై ప్రభుత్వము అన్నివిధముల లేగిన చర్యలు తీసుకొనుచున్నదనీ, నిజాం దాడి జరుగునను విషయం అద్భుత కల్పననీ సుబ్బరాయన్‌గారు చెప్పిరి. ఒకవేళ నిజాం యిలు వంటిపనులను తలపెట్టిన పక్షంలో జునాఘడ్ నవాబుగ నీనిజాంకుగూడ పట్టగలదని సుబ్బరాయన్‌గారు వక్కాణించిరి. పల్నాడుప్రజలు శౌర్య ధైర్యములకు ప్రఖ్యాతిపొందినవారనీ, అవసర అవసరములకు తావివ్వవద్దనీ హోం శాఖ మంత్రి చెప్పెను. ఆయుధములు సరఫరా చేయు విషయమై ప్రభుత్వమాలోచించునని సుబ్బరాయన్‌గారు చెప్పిరి. నర్సారావుపేటవద్ద పంస్థానకాంగ్రెసు వారుబ కొందరు పోలీసుమంత్రిని కలుసుకొనిరి. శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డిగారు మంత్రులకు విందు చేసిరి. నర్సారావుపేటలో ఒక సబ్‌కోర్టును ఏర్పాటు చేయవలసిందని నర్సారావుపేట న్యాయవాదులు సుబ్బరాయన్‌గారిని కోరిరి. అక్కడనుండి మంత్రులు కర్నూలు వెళ్లిరి. మంత్రుల పర్యటన సందర్భములో జిల్లా కలెక్టరు, జిల్లా పోలీసు సూపరింటెండెంటుగార్లు మంత్రులను అనుసరించిరి (స్వ. వి.)

కీ॥ శే॥ గోపరాజు సూర్యనారాయణమూర్తిగారు

గుడివాడ, డిసెంబరు 27: స్థానిక ఉన్నత పాఠశాలలో గణితశాస్త్ర అధ్యాపకులుగ చాలకాలము పనిచేసి, యిటీవలనే రిటైరు అయిన శ్రీ గోపరాజు సూర్యనారాయణమూర్తిగారు గురువారము 22 వ దినము గతించిరి. మరణించునప్పటికి వారికి 65 సంవత్సరములు. వారికి ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు కలరు. (స్వ. వి.)

బుచ్చంపేట కొబ్బలకేసు

బాబునుమీద అరెస్టయినవారి విడుదల

ఏలూరు, డిసెంబరు 27: గతనెలలో బుచ్చింపేటలో పోలీసులు కొబ్బలు జరిపినసందర్భమున అరెస్టు చేయబడిన, పాయం గంగరాజు, రమ్మ పూడయ్య, పాయం పంచయ్య, కూరం సింగయ్య, పాలెం పాటి వెంకట్రాజు, పోతుల పుల్లారెడ్డి ఈదుపుగంటి పూర్ణచంద్రరావు, ఈదుల సూర్యనారాయణను జామీనుమీద విడుదల చేయవలసిందని జిల్లాజడ్జిగారియెదుట నమర్పించిన దాఖలు చేయబడెను. అదియా నెల 22-వ దినాదులను వచ్చెను. అరెస్టయినవారిపక్షమున శ్రీ కల్లూరి బురాను కృష్ణరావుగారు, జామీనుమీద అరెస్టయినవారిని విడుదల చేయవలసిందని, వాదించిరి. పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ అంబటి రామారావుగారు, అరెస్టయినవారిని విడుదలచేసిన ప్రాసిక్యూషనువారి దర్యాప్తుకు భంగం కలుగకుండని వాదించిరి. జడ్జీగారు యిరువర్గములవాదములను విని తీర్పును యీరోజునకు వాయిదా వేసిరి.

నేడు ఉదయం జడ్జీగారు తమ తీర్పు చెప్పుచుండు, పబ్లిక్ ప్రాసిక్యూటరు, అధికారుల సలహాప్రకారం, జామీనుమీద విడుదల చేయవలసిందని చెప్పిన ఆధ్యంతరములను ఉపసంహరించుకొనిరి. చానిమీద జడ్జీగారు అరెస్టయినవారిని జామీనుమీద విడుదల చేయవలసిందని తీర్పు చెప్పిరి. (స్వ. వి)

వెలియంతి పి విప్పుడ

పింగళి నాగేంద్రరావుగారి సుప్రసిద్ధ నాటకం. చిత్రరూపు

జనవరి 14 సంక్రాంతినాడు

అన్నిముఖ్య కేంద్రాలలోను విడుదల

ఆంధ్ర, రాయలసీమ, హైదరాబాదు సంస్థానముల కన్సెస్ట్ డిస్ట్రిబ్యూటర్స్
చమరియా టాకీ డిస్ట్రిబ్యూటర్స్, బెజవాడ

ఒరిజినల్ వసంత డైమండ్సు

రనిపెట్టినవి:—టి. ఎస్. చిన్నయ్యపిల్లై అండ్ కంపెనీ,
PRICE బిగ్ బజార్ స్ట్రీట్, తిరుచునాపల్లి. LIST

క్యారటు 1-కి పైజు	స్పెషల్ క్వాలిటీ	ఫస్టు క్వాలిటీ	వి. సి. డి. క్వాలిటీ	ఆర్. పైన్ బ్లూ
,, 100 స్టోన్సు				100 స్టోన్సు
2½ to 4	రు. 73	రు. 67	రు. 63	2½ to 4 రు. 60
to 6	,, 63	,, 57	,, 52	5 to 6 ,, 50
7 to 8	,, 53	,, 49	,, 44	7 to 10 ,, 40
9 to 10	,, 47	,, 35	,, 30	11 to 20 ,, 30
11 to 15	,, 42	,, 31	,, 25	పెద్దపైజు క్యారట్ 1-కి రు. 2-8
16 to 20	,, 37	,, 29	,, 24	
21 to పైన	,, 32	,, 23	,, 20	½ to 1 పైజు క్యారట్ 1-కి రు. 3-0-0
½ to 1	2-4-0	2-0-0	1-12-0	

ఆర్. పైన్ బ్లూ క్యారట్ 1-కి
1 రు. 1-12-0
4 ,, 2-0-0
5 ,, 2-4-0
10 ,, 2-8-0
15 ,, 2-12-0
పెద్దపైజు రుంగీపట్టు.
వి. సి. డి. అయితే 100 కి రు. 5 కమీషనుగా.
పైజులు 100 కి రు. 3 కమీషన్.
బాబులు రుంగీపట్టు ప్రాయవలెను.

ఒరిజినల్ వసంత డైమండ్సు
2½-కి పైజు 100 కి రు. 40.
,, స్టోన్ 1-కి రు. 1-4-0.
7-10 పైజు 100 కి రు. 80.
,, స్టోన్ 1-కి రు. 1-0-0.
11-25 పైజు 100 కి రు. 60.
,, స్టోన్ 1-కి రు. 0-12-0.

"పూజా" "వా[illegible]ంట్లు
ఆల్కహాలియని ఉత్పత్తులు [illegible] మనోహరమగు పరిమళము తీసికొనుము. నిలువదున్నట్లు పూచి ఇవ్వబడినది. పండుగదినములలోను [illegible] సమయములందును ఉపయోగించుటకు. ఒకొక్కటి రు. 2-4-0 లు పోస్టేజీ ఉచితం
మాన్యుఫాక్చరర్లు:
శారదా కుమార్,
పోస్టుబాక్సు 1727—గ, తంబుచెట్టి వీధి, మద్రాసు 1.

సంవత్సర (1948) పలాలు

దళా - భుక్తులను - గోచారములను చూచి యించి - మాసఫలములు రు. 5-0-0. వారి ఫలమును రు. 10-0-0. కామాక్షి (Daily Guide) రు. 25-0-0 జాతకచక్రములు - లేక జన్మపత్రములు వ్రాయబడును.

రావిమాతల అంజనేయులు,
జ్యోతిష్కులు - కోవెల (నెల్లూరుజిల్లా)

కుష్ఠు బొలి

పక్షవాతము, మూర్ఛవ్యాధి, పిచ్చి, పనాయిరాగము లకు, గ్యాంగ్రీనుపుండ్ల కు ఉచితం
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు వి. కె. కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

అమెయౌవనరేఖలను యౌవనశక్తిని కలిగియున్నది

నిత్యము, క్రమము తప్పకుండా 'బైల్ బీన్స్' పేరిస్తే పేగులూడా [illegible] కనిపించుచూ, మూలవ్యాధులు, మలబద్ధకము. రాత్రి రాత్రినుండియే [illegible] తీసికొనుటవు మెదడు [illegible]. పడుకొనే [illegible] [illegible]

పైలు చిన్న [illegible] ప్రయోగములలో తయారు కాబడిన శ్రేష్ఠమైన వనస్పతులు—గరి ఆరోగ్యకరంగా లేని పదార్థములను శరీరమునుండి తొలగించి వేసి, రక్తమును శుద్ధిచేయును.

మీలో శక్తిదనం తొణికిసలాడాలన్న, మీ కళ్లలో తేజస్వవుతేజస్సును ప్రకాశించాలన్నా, మీ చర్మాలలో ఆరోగ్యలక్ష్మి నివసించవలెనా మీరు కాలేజీకి

బైల్ బీన్స్
BILE BEANS
నిద్రపోయేముందు మరువకుడు

ఏజంట్లు: మెసర్సు దాదా అండు కంపెనీ, సైనియప్ప నాయకన్ వీధి, మదరాసు.

చెల్లించిన మొత్తము:
రు. [illegible] లక్షలు
రిజర్వు ఫండు:
రు. 30 లక్షలు.

జి. డి. బిర్లా, చేర్మన్
బి. టి. తాకూర్
జనరల్ మేనేజరు

బ్రాంచీలు వదరల్ గ్రూపు - మద్రాసు (మెయిన్) పొకార్పేట, బెంగుళూరు, కోయంబత్తూరు, మధుర, కరైకుడి, పుదుక్కోట, మైసూరు.

రీజియనల్ మేనేజరు:-
శ్రీ కే. ఆర్. కే. అయ్యంగార్, 310-11. లింగిచెట్టవీధి, మదరాసు.

అన్నిరకముల ఎక్స్ఛేంజి లావాదేవీలు, స్టాకు యెక్స్ఛేంజీలు నిర్వహించుటకు పమర్థమైన బ్యాంకు.

ఇండియా బిర్మాయందంతటను బ్యాంకుకు బ్రాంచీలు గలవు. ప్రపంచమంతటా ఏజన్సీ అరేంజిమెంట్లు గలవు.

INVEST IN OUR 3 YEARS Cash Certificates

ASP 99-6

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్.

స్థాపితము: 1923 హెడ్డాఫీసు: మచిలీపట్నం.

మద్రాసు, నికింద్రాబాదు, ఉత్తరసర్కారులం దంతటను ఆఫీసులు కలవు.

సీజన్ డిపాజిట్లు

(1) సీజనుడిపాజిట్లు 15-12-1947 నుంచి ఒకమాసము మొదలు ఎనిమిది మాసములవరకు నూరురూపాయలకు తక్కువగాకుండా వందలలో ఎంత మొత్తమైననూ అంగీకరించబడును.

(2) మూడుమాసములకు తక్కువగాకుండా నుంచబడెడి మొత్తములకు సంవత్సరమునకు నూటికి రు. 3-12-0 చొప్పున వడ్డీయివ్వబడును. ఒకటి, రెండు మాసముల సీజనుడిపాజిట్లు రేట్ల వివరములు ఏఆఫీసునైనను అడిగి తెలుసుకొనవచ్చును.

పైనకు తక్కువగాని మొత్తములు నాలుగుసెలలకు తక్కువగాకుండా నుంచినయెడల నూటికి సంవత్సరమునకు రు 3-0-0 వడ్డీ యివ్వబడును.

సం॥ ఆగస్టు 31 వ తేదీ తరువాత సీజనుడిపాజిట్లు నిలువ వుండరాదు.

వారణాశి కృష్ణమూర్తి,
ఎం. ఏ., బి. కాం. యల్, యల్. బి., సి. ఏ. ఐ. ఐ. బి., జనరల్ మేనేజరు.

నబ్బుతో మితిమీరిన నురుగు తెప్పించుటచే అధిక పరిశుభ్రత చేకూరదు.

హమాం & 501 సబ్బులు

మీకు జాగ్రతగా అందవలెనంటే, వాటిని మితముగాను క్రమముగాను, వాడుట మంచిది.

ది తాతా ఆయిల్ మిల్స్ కం॥ లి॥

బాధల నొప్పులనుండి సత్వర విముక్తి

ఆ నొప్పులను వెంటనే తగ్గించివేయును. కొన్నిచుక్కలు జామా ఆయిల్ రాసి దుద్దితే యెటువంటి నొప్పి అయినా మాయమగును. ఈ అద్భుత చికిత్సను ఒకసారి చూడుడు.

జామా ఆయిల్

అమర్‌చంద్ శోభాచంద్

హోలీసేల్ కెమిస్టులు, డ్రగ్గిస్టులు,
95, నైనియప్పనాయకవీధి, పి. టి. మదరాసు 3

Edited, Printed & Published by S. Sambu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St., G. T., Madras

తలనొప్పికి వాటుపడింది

హితురాలు కృష్ణన్ ఒకోమని సలహాయిచ్చింది

అప్పటినుంచీ కృష్ణనే ఆ మెకుమందు

తలనొప్పికీ, పైత్యానికి బాధానివారిణిగా కృష్ణన్ సాల్టులను విలియమ్సు సతి, ఒక స్నేహితురాలి సలహా ప్రకారము వాడినది-ఫలితములను ఆమె యీ దిగువ లేఖలో వ్రాసినది:—

"నేను తరచు తలనొప్పిచేత, పైత్యంచేత బాధపడేదానిని. కళ్లు గిర్రున తిరుగుతూ ఉండేవి. ఒకరోజున నేనట్లా ఉండగా నా స్నేహితురాలు కొద్దిగా కృష్ణన్ తెచ్చి యిచ్చింది. ఒక గ్లాసెడు వేన్నీళ్లలో ఒక చెంచాడు కృష్ణన్ వేసి త్రాగమంది. కొద్ది నిమిషాలలోనే స్వస్థత చెందాను. అప్పటి నుంచీ కృష్ణనే నా బాధానివారిణి"—

ఎం. విలియమ్సు సతి.

తలనొప్పితో బాధపడే చాలామంది, ఆ బాధ సూచన మాత్రమే నన్నవిషయాన్ని గుర్తిస్తారు. ఆహార సంతో కడుపులో మురిగిపోయి రక్తాన్ని విషపూరితంచేస్తుంది ఈ విషాన్ని తొలగించండి—మళ్లీ అవి తిరిగి రాకుండా జాగ్రత్త పడండి—ఇక మీరు బాధపడవలసిన ఆవశ్యకత వుండదు.

కృష్ణన్ సాల్టులు తలనొప్పులను పోగొట్టుతాయి. వాయువుపోట్లు, ఇంకా అనేక రకాల జబ్బులకు కారణమైన అమ్లములు, విషాలూ పూర్తిగా పోగొట్టి, శరీరమును పరిశుభ్రపరచుటలో కృష్ణన్ ప్రకృతికి తోడ్పడుతుంది.

కృష్ణన్ సాల్టులను అందరు కెమిస్టులూ, డీలర్లు అమ్ముతారు. సీసా 1-కి వెల రు. 1/10

No. BC. 7.

ఇండియా-పాకిస్థాన్ ఒడంబడిక

ఆర్థిక ఒప్పందం వివరాలు ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 28: "ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధులు డిసెంబరు, 1,81వ,20, తేదీలలో న్యూఢిల్లీలో సమావేశమై కుదుర్చుకొన్న ఒడంబడికలు యివ్వాళ ప్రచురింపబడ్డాయి" అని కాంటిక్ దక్షిణ, పూర్వ దూరణ శాఖా కార్యాలయం ప్రకటించింది.

ఇన్స్యూరెన్సు కంపెనీలు, పోస్టల్, సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్లు, క్యాష్ సర్టిఫికేట్లు, పెన్షన్లు, ట్రస్టు ఆస్తి నిల్వ వివరణా, సంస్కృతి, విద్య, మతసంబంధితములైన సంస్థలు, గ్రంథిసాహెబ్ పవిత్ర గ్రంథాలు, తదితరములైన పవిత్రగ్రంథాలను తూర్పుపంజాబుకు బదిలీ చేయడం, లైసెన్సులున్న ఆయుధాలకు వాటి యజమానులకు తిరిగి అప్పగింతచెట్టడం, చెల్లించకుండా ఉన్న బిల్లులను, వాటికంట్రాక్టుదారులకు చెల్లించడం—మున్నగు వాటన్నిటికి సంబంధించి యీఒడంబడికలను ఉభయప్రభుత్వ ప్రతినిధులు కుదుర్చుకొన్నారు. పాకిస్థాన్ భూభాగంనుంచి తమ ప్రధాన కార్యాలయాలను, ఇండియాకు బదిలీచేసిన ఇన్స్యూరెన్సు కంపెనీలు, చట్టం ప్రకారం రిజర్వుబ్యాంకులో ఉంచిన డిపాజిట్ మొత్తంలో 15% ను తమ పాలసీదార్లకు చెల్లించడానికిగాను ప్రత్యేకించాలని యిన్స్యూరెన్సు కంపెనీలు, ఇండియా ప్రభుత్వంద్వారా రిజర్వుబ్యాంకు తెలియపర్చాలి.

పాకిస్థాన్ భూభాగంలో యీ కంపెనీలకున్న నిరచరాస్తులను, పాకిస్థాన్ పాలిసీ హోల్డర్లకు హానికరంగా, బదిలీ చేయడంగాని, తగ్గించడంగాని చేయరుని, ఈ కంపెనీల తరుపున పాకిస్థాన్ ప్రభుత్వానికి ఇండియా ప్రభుత్వం పూచీయిచ్చింది.

ఈ కంపెనీ ముఖ్యంగా జనరల్ ఇన్స్యూరెన్సు కంపెనీలు, తమ ఏజెంట్లను పాకిస్థాన్ పంపి, తమ పాలిసీహోల్డర్లలో వారివారికి యెంతమొత్తాలకుతామివ్వాలో నిర్ణయించుకోవాలి. ఈ కంపెనీ ఏజెంట్లకు లేక ప్రతినిధులకు, పాకిస్థాన్ ప్రభుత్వం సంపూర్ణమైన రక్షణ సౌకర్యాలు యిస్తుంది. ఈ కంపెనీల ఏజెంట్లు ముందుగా పశ్చిమ పంజాబు ప్రభుత్వ హోంశాఖా కార్యదర్శికి తెలియపర్చుకోవాలి

సింధు, వాయవ్య సరిహద్దు రాష్ట్రాలకుగూడా యీ పద్ధతే వర్తిస్తుంది. తమ పాలిసీ హోల్డర్లతో, తమ లావాదేవీలను పరిష్కరించుకొనే విషయంలో యీ కంపెనీలు యేమైనా ఆలస్యంచేస్తే పాకిస్థాన్ ప్రభుత్వం ఇండియా ప్రభుత్వ హోంశాఖా సంయుక్త కార్యదర్శికి ఫిర్యాదు చేయాలి. అదేవిధంగా పాకిస్థాన్ కంపెనీలేమైనా ఆలస్యంచేస్తే, ఇండియా ప్రభుత్వ వాణిజ్యశాఖా సంయుక్త కార్యదర్శికి ఫిర్యాదుచేస్తుంది.

మొదటిపేరాలో ఉదహరించబడిన రిజర్వుబ్యాంకులోని తను డిపాజిట్లలో 15% తమపాలిసీ హోల్డర్లకు ప్రత్యేకించినతరువాత) తాత్కాలిక నిబంధన అనుసరింపబడిన పిమ్మట, ఆయాకంపెనీలు, పాకిస్థాన్‌లోని తమ పేర చరాస్థులను హెడ్ ఆఫీసు రికార్డులను, తదితర ధనసామగ్రిని బదిలీ చేసుకోవచ్చు. కాని ముందుగా పశ్చిమపంజాబు కాందిశీక ఆస్తి సంరక్షకునికి దరఖాస్తు పెట్టుకోవాలి. ఈవిధానం పాకిస్థాన్‌లో యితర ప్రాంతాలలోఉన్న యే ఇన్స్యూరెన్సు కంపెనీకైనా వర్తిస్తుంది

సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్లు, పోస్టల్ క్యాష్ సర్టిఫికెట్సు, సేమనల్ సేవింగ్స్ బ్యాంక్ బుక్కులు పోగొట్టుకోకుండ ఉన్నారు తమపాస్‌బుక్కులను పాకిస్థాన్ పోస్టాఫీసులకు అందజేయాలి. పాకిస్థాన్ పోస్టు, టెలిగ్రాఫ్ డైరక్టర్ జనరల్ వీటిని ధృవపరచి, యీ పాస్‌బుక్కులు కలవారిపేర్లపట్టీని ఇండియా పోస్టు టెలిగ్రాఫ్ డైరక్టర్ జనరల్‌కు పంపుతాడు. వెంటనే లెక్కలను పాకిస్థాన్‌కు బదిలీ చేయడమౌతుంది. పాస్‌బుక్కులు పోగొట్టుకొన్నవారు తాము యే పోస్టాఫీసులో డబ్బు దాచుకొన్నది, యెంతమొత్తము దాచుకొన్నదీ మొదలగు వివరాలను తెలుపుతూ, పోస్టు, టెలిగ్రాఫ్ డైరక్టరు జనరల్‌కు దరఖాస్తు పెట్టుకోవాలి. పేర్ల పట్టీలను పరస్పరం పంపుకొని ఉభయదేశాల డైరక్టర్ జనరల్స్ లెక్కలను పరస్పరం బదిలీ చేసుకొంటారు.

పోస్టాఫీసు 5 సంవత్సరాల క్యాష్ సర్టిఫికేట్లకు యిదేపద్ధతి వర్తిస్తుంది.

పోతే, సహకార పరపతి సంఘాలు కేంద్రసహకార పరపతిబ్యాంకులు, యూనియన్లు—వీటిలో దాచుకొన్న డిపాజిట్ల విషయం తేలడం కష్టంగనుక, తూర్పుపడమటి పంజాబు సహకార పరపతిసంఘాల రిజిస్ట్రార్లు ఉభయులూ కలిసి చర్చించి తమనిర్ణయాలను జనవరి 20 వ తేదీలోపుగా ఉభయ ప్రభుత్వాలకు నివేదించాల్సి ఉంటుంది. పెన్షన్‌పత్రాలను, సాధ్యమైనంత వరకూ ఆలస్యంలేకుండా ఉభయ ప్రభుత్వాలు పరస్పరం మార్చుకోవాలని అంగీకరింపబడింది. ఏ అధినివేశ భూభాగంలో నివసించే పెన్షనర్దారు, ఆ అధినివేశ ప్రభుత్వం ఆడిటర్ జనరల్‌కు దరఖాస్తు పెట్టుకోవాలి.

విద్య, వైజ్ఞానిక, మతసంబంధ సంస్థు చరాస్తులను రవాణా చేయించుకోడానికి పశ్చిమపంజాబు కాందిశీక ఆస్తిసంరక్షణల దరఖాస్తు పెట్టుకోవాలి. ఈ చరాస్తిలో ప్రభుత్వం తనకవసరమైన దానిని అట్టే పెట్టుకోవచ్చు

ముసిమేతర కాందిశీకుల స్థిరాస్తి విషయంతోపాటు, స్థిరాస్తి సమస్యను, ప్రత్యేకంగా చర్చించాలని ఇండియా ప్రభుత్వం అర్థించింది. ఈ స్థిరాస్తిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొంటుందో, లేదో, పాకిస్థాన్ రాష్ట్రప్రభుత్వాలు కేంద్రప్రభుత్వము త్వరగా నిర్ణయించాలని కూడా ఇండియా అడిగింది ఇందుకు పాకిస్థాన్ ప్రతినిధులు, అంగీకరించారు.

గురుగ్రంథ సాహెబ్, స్మారకచిహ్నాలు, ఆయన రచించిన గ్రంథాలు, తదితర పవిత్ర గ్రంథాలు, సిక్కుమత చరిత్రలు మున్నగు వాటిని తూర్పు పంజాబు చేర్చేవిషయంలో అన్ని సౌకర్యాలను కల్పించడానికి పాకిస్థాన్ ప్రతినిధులు ఒప్పుకున్నారు.

పట్టణ వార్తలు

కీ॥ శే॥ అల్లాడి రామస్వామిగారు

మదరాసు, డిసెంబరు 27 వాడ్లరామస్వామిశాస్త్రిగారి మనుమడు శ్రీ అల్లాడి రామస్వామి ఎం. ఏ. బి. ఎల్. గారు యీ నెల 24 వ దివంగతులైరి. మరణించునప్పటికి వీరివయస్సు 35 సంవత్సరములు వీరికి 5 గురు కుమార్తెలు, భార్యకలరు.

చెన్నపట్నం పొందడానికి తమిళులకృషి

వఫుర, డిసెంబరు 27: చెన్నపట్నం ఆంధ్రరాష్ట్రానికి పోకుండా చేయడానికి గాను తమిళులలో అన్నిపక్షాలవారూ కలసి ఒక అగ్రదళాన్ని నిర్మాణంచేయాలని నేమందయం తిరుప్పరకుంద్రంలో తుదివెల్లల సమావేశంలో అధ్యక్షులు యస్. జి. రంగరామానుజంగారు సూచించారు.

మదరాసు సంగీత పరిషత్తు నిపుణులచర్చ

మదరాసు, డిశంబరు 28: వాయులీనం వాద్యానికి అదనంగా తంతులు వేసి వాయించేవిషయమై యుక్తాయుక్తములనుగూర్చి యీదినం మదరాసు సంగీత పరిషత్తులో సమావేశమైన నిపుణులు చర్చించిరి. మొదట విద్వాన్ పార్థసారథిగారు 12 తంతుల గోటువాద్యము వాయించిదాని సౌష్టవమును ప్రదర్శించిరి. ఆపైని విద్వాన్ ఆర్. కే వెంకట్రామశాస్త్రి నాలుగుతంతుల ఫిడీలు సు విద్వాన్ టి. చౌడయ్యగారు 7 తంతుల ఫిడీలును వాయించిరి. ఫిడీలు విదేశీయ వాద్యమని భావించడం పొరపాటనియు నాలుగు కమ్ములతో యింకాకొన్ని ఎక్కువ తీగెలు వేసి వాయించినట్లయితే వాద్యం మరింత బిగ్గరగా పలుకుననియు, తక్కువ శృతితో పాడేవారికి యీలాంటి వాద్యం సహాయకారిగా నుండునని యు, యిందుకు నిదర్శనముగా నళినికంతిరాగంలో మనవాలకించి, పుష్పలతికరాగంలో ఇకనైనా అనే పాటలను శ్రీ చౌడయ్యగారు వాయించి నిరూపించిరి

పూర్వ సంప్రదాయానికిన్ని కొత్తపోకడలకున్ను మధ్యే మార్గమైనటువంటి సమన్వయ పద్ధతిని అనుసరించుట మంచిదని యు శ్రీ చౌడయ్యగారు తన 7 తంతుల ఫీడేలు వాద్యంలో ప్రశస్తంగా వాయించే ప్రతిభా శాలియనియు అధ్యక్షుడు శ్రీ శెమ్మాంగుడి శ్రీనివాసయ్యరుగారు వెప్పిరి.

మదరాసు సంగీత పరిషత్ ఫోటోలు

పై పరిషత్తుజరిపిన వీణపోటీలో శ్రీమతి ఆర్ పద్మ మొదటి బహుమతికి శ్రీమతి మీనాక్ జి. కృష్ణన్ రెండవ బహుమతికి అర్హులైరి. ఫీడేలుపోటీలో శ్రీమతి తాల్లూరి శివలక్ష్మి, మొదటిబహుమతి, శ్రీమతులు పి. యస్. రంగనాయకి ఆర్ సావిత్రి గార్లు రెండవబహుమతికి పాత్రులైరి.

కొండరు నోటీసు

తూర్పు గోదావరి జిల్లా బోర్డు

యూజమాన్యములో నున్న ఆయుర్వేద వైద్యశాలలకు 1948-1949 సంవత్సరమునకు కావలసిన ఆయుర్వేద ఔషధములు సప్లయి చేయుటకుగాను సీల్డు వేసిన టెండర్లు 15-1-48-వ తేదీ మధ్యాహ్నము (నాల్గు) 4 గంటలవరకు, కాకినాడ జిల్లా బోర్డు ఆఫీసులో తీసుకోబడును.

టెండరు ఫారములు పెట్టుకు రు 2-0-0 పంపించినయెడల టెండరు నిబంధనలతో సహా సప్లయి చేయబడును.

(సం) జె రామనోటయ్య,
For స్పెషలు ఆఫీసరు,
తూర్పు గోదావరి జిల్లా బోర్డు ఆఫీసు,
కాకినాడ
26-12-47.

ప్రకృతి సంపదలు నెం. 5

ఉప్పు

ఆరావళీ పర్వతముల ఉత్తరప్రాంతమునుండి



సముద్రమట్టమునకు 1200 అడుగుల ఎత్తున ఆరావళీ కొండలకు ఉత్తరమున ప్రసిద్ధిగాంచిన రాజపుత్రస్థానములో సంభారసరస్సు గలదు. ఈ దేశమున అత్యధికముగ ఉప్పు లభించు ప్రదేశములలో ఇది ఒకటి. ఉప్పు—ఆరోగ్య సౌఖ్యములకు జీవరసాయనము—యొక్క విలువను ఉప్పు—ధనము అను అర్థమిచ్చు 'సలారియం' అను వారి మాటద్వారా రోమనులు గుర్తించిరి. ఉప్పు కొనుక్కొనుటకు వారి సోల్జర్లకు ప్రత్యేక అలవెన్సు నిచ్చెడివారు. లాటిన్ భాషలోని 'సలారియం' నుండి 'సాలరీ' అను ఇంగ్లీషు పద ముద్భవించినది. మధ్య యుగములో, ఒక వ్యక్తికి సంఘములో గల హోదా, అతడు బల్లపర్వ ఉప్పుకు ఎగువను లేదా దిగువను కూర్చునే దానినిబట్టి వుండెడిది. సంభారసరస్సునుండి ఉప్పు—సోడియం క్లోరైడ్—రెండు మాదిరులు తయారు చేస్తారు. వీటిని 'క్యార్' అనీ, 'రెస్టా' అనీ పిలుస్తారు. ఎండబెట్టిన తర్వాత సరస్సునుండి ఉప్పునీటిని తిరిగి చిక్కబరచుటకు కండెన్సర్లలోనికి తోడుతారు. వాటినుండి ద్రవము గట్టిబడిన బంకమట్టితోచేసిన 'క్యార్‌లు' అనబడు గడ్డకట్టు పళ్లెములలోనికి ప్రవహించును. ఇక్కడ ఉప్పునీరు చివరిసారిగా చిక్కబరచటం జరుగుతుంది. పళ్లెములలో ఉప్పు నెమ్మదిగా స్ఫటికపుపలుకులవలె పెచ్చులు గట్టుతుంది. ఇదే 'క్యార్' ఉప్పు. అసలు సరుకు-ఇదిగాక కండెన్సర్లు, 'క్యార్‌లు' అంచులను ఒక సున్నితమైన తెల్ల ఉప్పు ఏర్పడుతుంది. ఇదే 'రెస్టా' లేక గాలి ఉప్పు. చాల పరిశుభ్రముగా వుంటుంది. 'క్యార్' పళ్లెములను ఆ సీజనులో పండెడి పంటకు తయారుచేయునపుడు - సీజను మొదటలో దీనిని విరివిగా వాడుతారు. గృహోపయోగమునకే గాక, ఉప్పు రాసాయనికపరిశ్రమలో అత్యంతోపయోగమైన ముడిపదార్థముగా వుంది. సోడా ఉప్పు, కాస్టిక్‌సోడా, క్లోరిన్ తయారుచేయుటకు యీ దేశములో దీనిని ఉపయోగిస్తారు.

ICI

ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్.

కలకత్తా - బొంబాయి - మద్రాసు - న్యూఢిల్లీ - కరాచి - రంగూన్ - కొలంబో.